VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 316, పేజీలు - 08

గురువారం, ఫిబ్రవరి 29, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9665624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA



## మేడిగడ్డను చర్చల్లోనే
# ఉంచుకుంటున్న బీఆర్ఎస్

### - కాంగ్రెస్ ట్రాప్‌లో పడిపోయిందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మార్చి 1 నుంచి 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 150 నుంచి 200 మంది బీఆర్ఎస్ ప్రతినిధులతో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తొలి రోజు కాళేశ్వరం వెళ్తామన్నారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తామని స్పష్టం చేశారు. మేడిగడ్డకు తామ కూడా వెళ్తామని కేసీఆర్ నల్లగొండ సభలో ప్రకటించారు. ఆయన మాటలకు తగ్గట్లుగా కేసీఆర్ షెడ్యూల్ రూపొందించారు.

### మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుతో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పొలిటికల్ ఎటాక్

తెలంగాణ ఎన్నికలు వాతావరణం మంచి వేడి మీద ఉన్న సమయంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. ఆ విషయాన్ని పెద్దగా హైలెట్ కాకుండా బీఆర్ఎస్ జాగ్రత్త పడింది. కానీ తర్వాత కృష్ణా జలాల అంశాన్ని బీఆర్ఎస్ అందుకోవడంతో కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ మేడిగడ్డను అందుకుంది. మీడియాను ఎమ్మెల్యేలను మేడిగడ్డకు తీసుకు వెళ్లి పగుళ్లను చూపించింది. నివేదిక ప్రకారం ఇప్పుడు రిపేర్ల చేయడం సాధ్యం కాదని ఆ పిల్లర్లు తొలగించి కొత్తగా నిర్మంచాల్సిందేనని నిపుణలు చెబుతున్నారు. అలాగే మరో రెండు బ్యారేజీల్లోనూ సమస్యలు ఉన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ విషయంలో డాక్యుమెంట్లు ముందు పెట్టి కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోంది.

### కాగ్ నివేదికతో కాంగ్రెస్‌కు మరో ఆయుధం

కాళేశ్వరంపై కాగ్ ఇచ్చిన రిపోర్ట్ బీఆర్ఎస్ నేతలకు మరింత ఇబ్బందికరం. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ లో 63 వేల 352 కోట్లు చూపెట్టగా లక్షా 6 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచినట్లు కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇదే సమయంలో మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు లక్షా 47 వేల 427 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేసింది కాగ్. కాళేశ్వరం కోసం తెచ్చిన రుణాలలో ప్రతి ఏటా 14 వేల 462 కోట్లు రుణాల చెల్లించాలని కాగ్ నివేదికలో చెప్పింది. అవసరం లెకున్న 3 టీఎంసీలకు ప్రతిపాదన పెంచారని చెప్పింది. దింతో 28 వేల151 కోట్ల అదనపు వ్యయం ఏర్పడ్డదని తెలిపింది. కాళేశ్వరం నిర్వహణకు 10 వేల

6లో

## కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు

### - బాధ్యులను విడిచిపెట్టేది లేదన్న సీఎం



బెంగుళూర్ (ప్రశ్న న్యూస్) రాజ్యసభ ఎన్నికల ఫలితాల సందర్భంగా కర్ణాటక శాసనసభలో జరిగిన సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు అసెంబ్లీలోనే సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం పెను దుమారం రేపింది. ఈ నినాదాలపై ప్రతిపక్ష బీజేపీ తీవ్ర విమర్శలు వ్యక్తం చేసింది. దీంతో కర్ణాటక అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 4 స్థానాలకు గానూ మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఇక మరొక స్థానంలో బీజేపీ విజయం సాధించింది. అయితే గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ నేతల్లో ఒకరైన నసీర్ హుస్సేన్ గెలుపు తర్వాత ఆయన మద్దతుదారులు కర్ణాటక అసెంబ్లీలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నసీర్ హుస్సేన్ మద్దతుదారులు "పాకిస్తాన్ జిందాబాద్" అంటూ పాక్ అనుకూల నినాదాలు చేశారని బీజేపీ నేతలు ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం బీజేపీ చేస్తున్న ఆరోపణల్ని ఖండించింది. దీంతో రెండు పార్టీల మధ్య మరో కొత్త వివాదం వచ్చి పడింది. ఇక కర్ణాటక

6లో

## తిరుపతిలో ప్రత్యేక హెూదా డిక్లరేషన్

### - మోదీ హామీ ఇచ్చిన చోటినుంచే పోరాటం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే

6లో

## అగ్నికి వాయువు తోడైంది..
# ఏపీ అన్‌స్టాపబుల్

- తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన జెండా సభ - సుమారు ఏడు లక్షలమంది వచ్చినట్లు అంచనా
- ఇక ఏపీ అన్‌స్టాపబుల్ అంటూ చంద్రబాబు సంతోషం - ఆవేశంగా ప్రసంగించిన జనసేనాని పవన్ కళ్యాణ్
- పాతాళానికి తొక్కుతానంటూ తీవ్ర వ్యాఖ్యలు



**తాడేపల్లిగూడెం (ప్రశ్న న్యూస్)** టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే వైసీపీకి సినిమా చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ, జనసేన కూటమిని సూపర్ హిట్‌గా అభివర్ణించిన చంద్రబాబు వైసీపీ ఐదేళ్ల పాలన అట్టర్ ఫ్లాప్ అంటూ ఎద్దేవా చేశారు. తాడేపల్లిగూడెంలో టీడీపీ , జనసేన ఉమ్మడిగా నిర్వహించిన జెండా సభ వేదికగా మాట్లాడిన చంద్రబాబు వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ, జనసేన పార్టీలు కలిశాయని తెలిపారు. వచ్చే ఎన్నికలు ఏపీకి ఎంతో కీలకమన్న చంద్రబాబు వైసీపీపై టీడీపీ, జనసేన కార్యకర్తలు కలిసి పోరాడాలని సూచించారు. హైదరాబాద్ కంటే మిన్నగా ఉండాలని అమరావతి రాజధానికి ప్రణాళిక సిద్ధం చేశామన్న చంద్రబాబు జగన్ సీఎం అయ్యాక అరాచకపాలనతో నాశనం చేశారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారన్న చంద్రబాబు

6లో

# ఆపరేషన్ ఓఆర్ఆర్ షురూ

- 1000 కోట్ల కుంభకోణంపై సీఎం రేవంత్ ఫోకస్
- ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణకు ఆదేశం
- ఐఏఎస్ అరవింద్ చుట్టూ బిగుసుస్తున్న ఉచ్చు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్ల విషయంలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన పనుల్లో జరిగిన అవినీతిని బయటకు తీయటంపై రేవంత్ సర్కార్ దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఓఆర్ఆర్ టోల్ టెండర్ల విషయంపై సమగ్ర విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు దీనిపై విచారణను సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు అప్పగించాలని సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బాధ్యులైన అధికారులపై

6లో

## వైసీపీ ఇంఛార్జ్‌ల
# 8వ జాబితా విడుదల

### - ఈసారి జగన్ ఛాన్స్ ఇచ్చింది వీరికే



అమరావతి (ప్రశ్న న్యూస్) అధికార పార్టీ వైఎస్సార్ సీపీ తాజాగా ఇంఛార్జ్‌ల 8వ జాబితా విడుదల చేసింది. మొత్తం 5 మంది నేతలకు ఇంఛార్జ్‌లుగా బాధ్యతలు అప్పగించింది. ఏపీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 2 పార్లమెంటు, 3 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. ఇప్పటివరకూ మార్పులు చేర్పులు పోనూ 8వ లిస్టుతో కలిపి దాదాపు72 స్థానాలు ప్రకటించారు. 17 ఎంపీ స్థానాలు ప్రకటించినట్లయింది. గుంటూరు ఎంపీ స్థానానికి కిలారు రోశయ్య, ఒంగోలు ఎంపీ సీటు బాధ్యతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అప్పగించిన జగన్.. అసెంబ్లీ విషయానికొస్తే పొన్నూరు నుంచి అంబటి మురళి, కందుకూరు నుంచి బుర్రా మధుసూదన్ యాదవ్, జి.డి. నెల్లూరు స్థానానికి కల్లత్తూర్ కృపాలక్ష్మికి సమన్వయ కర్తగా బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర

6లో

## కవిత కేసు మార్చి 13కి వాయిదా

### - సమయం లేదని విచారణ చేపట్టని సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. మహిళలను దర్యాప్తు సంస్థలు ఇంట్లోనే విచారించాలనే అంశంపై కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. ఈ పిటిషన్ పై బుధవారం విచారణ జరగాల్సి ఉంది. అయితే, కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణను త్వరగా జరపాలని కవిత తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విచారణకు తగిన సమయం లేదంటూ మరో తేదీని కేటాయించింది సుప్రీంకోర్టు. మార్చి 13న చూస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం

6లో

## తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### - ఈ ఏడాది అధికంగా ఉంటాయన్న వాతావరణ శాఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా ఉంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏపీ, తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా

6లో

## పశు సంవర్ధక శాఖలో
# మరో భారీ కుంభకోణం

### - ఈసారి ఆవులు

- ఆవుల కొనుగోలు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- వ్యాపారులకు సగం డబ్బులు మాత్రమే చెల్లింపులు
- బినామీ ఖాతాల్లోకి రూ.4.5 కోట్లు మళ్లించినట్లు గుర్తింపు

6లో



## డైరీ మిల్క్ చాక్లెట్స్ తినడం
# సురక్షితం కాదు

### - తెలంగాణ స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మంచిని ఆశిద్దాం, తియ్యని వేడుక చేసుకుందాం అంటూ టీవీలు, సోషల్ మీడియాల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చే క్యాడ్?బెరీ డైరీ మిల్క్ చాక్లెట్స్ తినటం అంతా సేఫ్ కాదంటున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఇటీవల హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లో ఓ కస్టమర్‌కు తన పిల్లల కోసమని క్యాడ్ బెరీ కంపెనీకి చెందిన డైరీ మిల్క్ చాక్లెట్ కొనగా లోపల ప్రాణంతో ఉన్న పురుగు కనిపించింది. దీంతో ఇందుకు సంబంధించిన వీడియోను ఆ వినియోగదారుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా ఈ ఘటనపై స్పందించిన బీహెచ్ఎంసీ అధికారులు వెంటనే రంగంలోకి దిగింది. వినియోగదారుడు

6లో

# కబ్జా కోరల్లో ఫుట్‌పాత్‌లు

# రోడ్డు పైనే వ్యాపారాలు

**రహదారుల విస్తరణలో పూర్తి జాప్యం**

**నగరంలో విచ్చలవిడిగా ఆక్రమణలు**

**అసలే అంతంత మాత్రాన ఉండే రోడ్లు**

**కళ్లు మూసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**నివారణ చర్యల్లో అధికారులు పూర్తిగా విఫలం**

**జిహెచ్ఎంసి లో కొనసాగుతున్న ఫుట్‌పాత్ కబ్జాలు**

**టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఫుట్‌పాత్‌లు కబ్జాలు**

**రాకపోకలకు వీలులేకుండా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు**

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**





కాప్రా(ప్రశ్న న్యూస్) రాకపోకలకు వీలులేకుండా ఎక్కడపడితే అక్కడ దర్జాగా ఫుట్‌పాత్‌ల ఆక్రమించేస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.పాదచారుల భద్రతకోసం ఏర్పాటు చేసిన ఫుట్‌ఫాత్‌లు ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్లో దర్జాగా ఆక్రమణలకు గురవుతున్నాయి.కాప్రా సర్కిల్ లోని సైనిక్ పురి చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ సమీపాన ఉన్న ఫుట్ పాత్ దాదాపుగా 20 ఫీట్ల వరకు ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్నినెలలుగా దర్జాగా కబ్జా చేసి ఫుడ్ కోర్టు లపేరుతో వ్యపారం కొనసాగింపు యధేచ్చగా జరుగుతుంది. అధికారుల నిర్లక్ష్యం అనేక అనుమానాలకు తావిస్తోంది. పాదచారులకు ఇబ్బందిగా మారి తరచుగా ప్రమాదాలకు గురవుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు.అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన ఫలితం శూన్యం అని చెప్పడంలో సందేహం లేదు. అంతే కాదు స్థానిక ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకణోకపోవడం విస్మయం కలుగజేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసలు కార్పొరేటర్లు ఫుట్ పాత్ కబ్జాలను ఏరోజు పట్టించుకున్నారు. అసలే అంతంత మాత్రాన ఉండే రోడ్లు ఆపై ఫుట్ పాత్ ల ఆక్రమణ తో తరచూ ట్రాఫిక్ సమస్యలతో పాటు పాదాచారులు , వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రదాన రహదారులకు ఇరువైపుల ఫుట్ పాత్ లను ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగించడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాసుల కక్కుర్తి కి అధికారుల విధుల నిర్వహణలో వెనుకడుగు వేస్తున్నారు.ప్రజా ప్రయోజనాల కై ఉద్దేశంతో నిర్మించిన టాయిలెట్లు ను నిర్వీర్యం చెసి నిరుపయోగంగా మార్చి, సమీపంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్మ ను సైతం కనబడకయండా దాచేసి ప్రమాదకరంగా తయారుచేశారు.వీరి ఆక్రమణతో ప్రజల ప్రాణాలకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. ఇదే రకంగా జిహెచ్ఎంసి పరిధిలో అన్ని ఫుట్ పాత్ లు ఇలా యధేచ్ఛగా కబ్జా చేస్తే ఛూస్తూ ఊరుకున్న మున్సిపల్ అధికారుల బాధ్యతారాహిత్యం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన టాయిలెట్ ల పరిస్థితి ఇలాగే దారుణ పరిస్థితిలో ఉంది. ఫుట్ ఫాత్‌లను ఆక్రమించడంతో ఉదయం, సాయంత్రం పూట రద్దీ సమయంలో పాదచారులకు నరకం కనిపిస్తోంది. ప్రధాన కూడళ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో వీధి వ్యాపారుల ఆక్రమణలు ఒకవైపు ఉంటే మరో వైపు ఆయా షాపుల యజమానులు తమ వాహనాలకు పార్కింగ్ స్థలాలుగా ఫుట్ పాత్‌లను వాడుకుంటున్నారు.

ఒక బస్సుదిగి మరో బస్టాప్ కు వెళ్లాల్సిన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షాపింగ్ సమయాల్లో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లను సైతం ఫుట్‌ఫాత్‌లను ఆక్రమించి నిలపడంతో పాదచారులు నడవడానికి కనీస స్థలం లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి నగరంలో ఫుట్ పాత్ ల కబ్జాలు తొలగించాలని, ఫుట్ పాత్ ల పై వ్యాపారాలు నిర్వహించే వారిని తొలగించి పాదాచారులకు నడిచేందుకు వీలు కల్పించాలని కోరుతున్నారు.

## పాండు గురు స్వామి ఆధ్వర్యంలో శివ స్వాములకు దీక్ష





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో శివ భక్తులు మాలధారణ చేస్తున్నారు. అందులో భాగంగా అలియాబాద్ శివాలయ లో 80 మంది శివ స్వాములు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి ఆలే సత్తయ్య బిక్ష నిర్వహించారు. ఆలయ పాండు గురు స్వామి మాట్లాడుతూ సర్వం శివమయమని శివుని సన్నిధిలో సర్వలోకం ఆనందంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివుని పూజించడం వల్ల ఎంతో లాభం చేకూరుతుందని మానసిక శారీరక ఆరోగ్యాలు సైతం వస్తాయన్నారు. 12 మంది స్వాములు శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. సర్వేజనా సుఖినోభవంతు అన్నట్లుగా ప్రతి మనిషి శివమాలన ధారణ చేసుకొని భక్తిశ్రద్ధలతో జీవించాలని పిలుపునిచ్చారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.



మంథని (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలో చేరిన సుల్తానాబాద్ పట్టణ 02వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ గాజుల లక్ష్మి రాజమల్లు, వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గత కొద్ది రోజుల క్రితం సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పై అసంతృప్తితో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గగా నూతన చైర్మన్ గా సుల్తానాబాద్ పట్టణ 2వ వార్డు సభ్యులు గాజుల లక్ష్మి రాజమల్లు కాంగ్రెస్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా



సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ . గాజుల లక్ష్మి రాజమల్లు కి సుల్తానాబాద్ మున్సిపాలిటీ వద్ద శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే . చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి టికెట్ ఆశిస్తున్న సంఘ్ నేత పోరిక క్రిష్ణమోహన్ సింగ్

**- ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగానికి సైతం రాజీనామా చేస్తానంటున్న వైనం**



ములుగు ( ప్రశ్న న్యూస్) రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ బిజెపి టికెట్ కోసం ఆశావాహులు ఎందరో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో సంఘ్ నేత పోరిక క్రిష్ణమోహన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుడిగా, జేఏసీ నేతగా అనేక సేవలు అందించారు. తన రచనలు ఉపన్యాసాల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ఎంతగానో తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా,విశ్వహిందూ పరిషత్ ప్రచారకుడిగా హిందుత్వంపై, జాతీయవాదంపై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివాసి గూడాలలో విద్యా వైద్యంపై విద్యార్థులకు అనేక సేవలు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను ఎన్నో సేవలు చేశారు. అన్ని పార్టీలలో కూడా కృష్ణమోహన్ సింగ్ శిష్యులు, అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. కృష్ణమోహన్ సింగ్ కు టికెట్ ఇస్తే తప్పకుండా గెలుస్తారని అతని అభిమానులు శ్రేయోభిలాషులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాలపై విస్తృత ప్రచారం చేసిన సౌమ్యులు, మృదుస్వభావి, బహుభాషనేత్త కృష్ణమోహన్ సింగ్ సేవలను బిజెపి అధినాయకత్వం గుర్తించి మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ప్రకటించాలని మహబూబాబాద్ లోకసభ పరిధిలోని మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, డోర్నకల్, భద్రాచలం, పినపాక ప్రజలు బిజెపి పార్టీ హైకమాండ్ ను కోరుతున్నారు.

## హెచ్ సీయు లో ట్రాన్స్ జెండర్ విద్యార్థుల దుస్తుల కాల్చివేత పై నిరసన





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రితిక్, టిక్కు అనే ఇద్దరు ట్రాన్స్ జెండర్ విద్యార్థుల దుస్తులను కాల్చివేయడంపై పలువురు విద్యార్థులు వారికి మద్దతు తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు. కాల్చిన దుస్తులు మెన్స్ హాస్టల్ వద్ద కనిపించినట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీలో వెంటనే ట్రాన్స్ జెండర్ పాలసీ అమలు చేయాలని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

**- మాజీమంత్రి కేటీఆర్**



మంథని( ప్రశ్న న్యూస్ ) కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాలని మాజీమంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీయార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవస్తావాలపై రూపొందించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ను కూల్చే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మెడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి మరమ్మత్తులు చేసి ప్రాజెక్ట్ ను పునరుద్దరణ చేపట్టాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో బీఆరెస్ ను బదనామ్ చేసే కుట్ర పన్నుతోందాన్నారు. ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్ గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దాంలో చూపిస్తూ ప్రాజెక్ట్ ప్రతిష్టను మంటగలుపుతోందని విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్లో మట్టిగొట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు.

## డ్రైనేజి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం

**-కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని గ్రీన్ కోర్టు అపార్మెంట్ వద్ద తలెత్తిన డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు.ఈ సందర్బంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రీన్ కోర్టు అపార్ట్మెంట్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని,మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా పేరుకుపోయిన పూడికను తీయాలని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఎక్కడ డ్రైనేజి సమస్య తలెత్తిన వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, అపార్ట్మెంట్ వాసులు చంద్రం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో హుండీల లెక్కింపు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,62,30,472/- నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 49 రోజులలో (10.01.2024 నుండి 27.02.2024) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 398 గ్రాముల 800 మిల్లీగ్రాముల బంగారు, 7 కేజీల 950 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 1989 యుఎస్ఏ డాలర్లు, 305 - కెనడా డాలర్లు, 30- ఆస్ట్రేలియా డాలర్లు, 25 %--% ఇంగ్లాండు ఫౌండ్స్, 56 - సింగపూర్ డాలర్లు, 10 - కువైట్ దినార్స్, 30- యుఏఈ దిర్హామ్స్, 60 %--% ఈరోస్, 10- మలేషియా రింగిట్స్, 15 కత్తార్ రియాల్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శ్రీమతి రవణమ్మ, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సందేశ్ ఖలీలో ఏం జరుగుతోంది..

పశ్చిమ బెంగాల్.. గందరగోళంగా ఉంది. అలజడితో అట్టుడికి పోతోంది. ఎవరైతే మమతా బెనర్జీకి ఓటు బ్యాంకు అనుకున్నారో వారిలో తిరుగుబాటు వచ్చింది. మహిళలు రోకళ్లు, చీపుర్లతో బయటకు వచ్చి రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీన్ని తప్పించుకోవడం కోసం రకరకాల విన్యాసాలు చేస్తోంది సీఎం మమతా బెనర్జీ.ఆదివాసులు, దళితులు, ఓబీసీలకు నాయకత్వం లేదు సందేశ్ ఖలిలో.. దళితులు, ఆదివాసీలు ఇప్పుడు బీజేపీకి వెన్నుదన్నుగా నిలుస్తోంది. దేవుడు ఇంటెలెక్చువల్స్ అని చెప్పుకునే మేధావులు బీజేపీ ఎక్కడ ఎదుగుతుందోనని ఆ పార్టీకి వ్యతిరేకంగా విష ప్రచారం చేసి బెంగాల్ లో ఎదగకుండా చేశారు. పశ్చిమ్? బెంగాల్?లోని నార్త్? 24 పరగనాస్? జిల్లాలో ఉంటుంది ఈ సందేశ్?ఖలి. సుందర్?బన్స్?లో ఇదొక చిన్న ద్వీపం. బంగ్లాదేశ సరిహద్దుకు అతి సమీపంలో ఉంటుంది. ఈ ప్రాంతానికి వెళ్లాలంటే.. బోటు ఒక్కటే మార్గం!ఇంత చిన్న ప్రాంతం.. ఇప్పుడు దేశవ్యాప్తంగా వార్తలకెక్కింది. టీఎంసీ నేతలపై స్థానికులు, మరీ ముఖ్యంగా.. మహిళలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు."పార్టీ (టీఎంసీ) సభ్యులు ఇంటింటికి వెళతారు. అందమైన అమ్మాయి, అందమైన భార్య కోసం వెతుకుతారు. నచ్చితే.. వాళ్లని పార్టీ ఆఫీస్?కు తీసుకెళతారు. ఒకటి కాదు రెండు కాదు.. చాలా రాత్రుళ్లు అక్కడే పెట్టుకుంటారు. వాళ్లు సంతృప్తి చెందే వరకు అక్కడే ఉంచుకుంటారు," అని ఓ మహిళ చెబుతున్న వీడియో ఇప్పుడు సోషల్? మీడియాలో వైరల్?గా మారింది. "పెళ్లి కాకుండా కొందరు.. భర్తలుగా ప్రవర్తిస్తూ ఉంటారు. ఇంకొందరు పురుషులు.. ఏం చేయలేక.. తమ భార్యలను వదులుకోవాల్సి వస్తోంది. మమ్మల్ని బాధ పెడుతున్నారు. ఇక్కడి మహిళలకు భద్రత లేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు," అని మరో మహిళ చెప్పుకొచ్చింది."మహిళలను టీఎంసీ పార్టీ ఆఫీసుకు తీసుకెళతారు. రాత్రంతా అక్కడే పెట్టుకుని ఉదయం వదిలేస్తారు," అని ఇంకో మహిళ వివరించింది.సందేశ్?ఖలి ప్రజలు ఆరోపణల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు షేక్? షాజహాన్?. ఆయన ఒక స్థానిక జిల్లా పరిషద్? సభ్యుడు. మహిళలందరు.. ఆయనే ప్రధాన నిందితుడు అని ఆరోపిస్తున్నారు. అత్యాచారాలు, లైంగిక దాడులే కాకుండా.. భూములు కూడా లాగేసుకున్నారని, ఆయనపై ఆరోపణలు ఉన్నాయి."షేక్? షాజహాన్?, ఆయన సన్నిహితులు.. సందేశ్?ఖలిలో బీభత్సం సృష్టిస్తున్నారు. ఎస్?సీ, ఎస్?టీ సమాజ హక్కులను అనేకమార్లు ఉల్లంఘించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించారు. ప్రజల భూములను బలవంతంగా లాక్కున్నారు," అని బీజేపీ ఎమ్మెల్యే సువేందు అధికారి మండిపడ్డారు.సందేశ్?ఖలిలో రెండు రోజుల క్రితం హింసాత్మక ఘటన జరిగింది. టీఎంసీ సభ్యులకు వ్యతిరేకంగా పలు దుకాణాలను తగలబెట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో 144 సెక్షన్? నడుస్తున్నట్టు తెలుస్తోంది. కాగా.. ఆ ప్రాంతంలో మహిళలు చాలా ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది. చెప్పులు, లాఠీలు పట్టుకుని వారందరు రోడ్ల మీదకు వచ్చినట్టు సమచారం.కేరళలో ఉన్న పశ్చిమ్? బెంగాల్? గవర్నర్? ఆనంద్? బోస్?.. సందేశ్?ఖలి ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే, అక్కడి నుంచి బయలుదేరారు. తాజా పరిణామాలతో పశ్చిమ్? బెంగాల్?లో రాజకీయ దుమారం చెలరేగింది. సీఎం మమతా బెనర్జీ మౌనంగా ఉండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మమతా బెనర్జీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని బీజేపీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ షేక్? షాజహాన్?.. ఒక పవర్?ఫుల్? టీఎంసీ లీడర్? అని తెలుస్తోంది. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఆయన పరారీలో ఉన్నారు. జనవరిలో ఆయన ఇంట్లో రైడ్? చేయడానికి ఈడీ ప్రయత్నించింది. కానీ వందలాది మంది టీఎంసీ కార్యకర్తలు.. ఈడీ వాహనాలను అడ్డుకుంది గందరగోళం సృష్టించారు. అదే అదనుగా ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇప్పటివరకు ఆయన జాడ కనిపించడం లేదని సమాచారంఅందుకే మోడీ మార్చి మొదటి వారంలో మూడు సార్లు బెంగాల్ కు వెళుతున్నారు. మార్చి 1న ఆరంభ, మార్చి 2వ తేదీ కృష్ణ నగర్, మార్చి 6 వ తేదీ బారాసత్.. బారాసత్ లో సందేశ్ ఖలీ ఉండడంతో ఈ మార్పు చోటుచేసుకుంది.బెంగాల్ లో మమతా బెనర్జీ కూడా సీరియస్ గా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితిని మార్చాలని.. ఇంటింటికి జనాలను పంపి.. పోలీసులను పంపి.. మార్చి 3న సీఎం మీటింగ్ ఉందని పెద్ద ఎత్తున మొబలైజ్ చేస్తున్నారు. బెంగాల్ లో ఢీ అంటే ఢీ అంటూ మోడీ, మమతా సవాల్ చేస్తున్నారు.

# అన్నం, రుమాలీ రోటీలోకి అదిరిపోయే మటన్ రోగన్ జోష్!



పర్యాటకుల్ని ఆకర్షించే ప్రదేశాల్లో కశ్మీర్ అందాలు మొదటి స్థానంలో ఉంటాయి. అక్కడి పర్యావరణానికి తగ్గట్టుగానే కశ్మీరి వంటకాలు అమోఘమైన రుచితో నోరూరిస్తుంటాయి. కశ్మీరీలనేగాక పర్యాటకుల్ని విపరీతంగా ఆకట్టుకునే కొన్ని వంటకాలను మన ఇంట్లోనే ఎలా వండుకోవచ్చో తెలుసుకుందాం...

**దమ్ ఆలూ :** కావలసినవి: బేబీ పొటాటోలు పది, నీళ్లు కప్పు, ఆయిల్ డీప్‌ఫ్రైకి సరిపడా.

కూర కోసం: ఆయిల్ రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర అరటేబుల్ స్పూను, దాల్చిన చెక్క అంగుళం ముక్క, నల్ల యాలుక్కాయలు రెండు, సాధారణ యాలుక్కాయలు రెండు, లవంగాలు ఐదు, ఇంగువ చిటికెడు, కశ్మీరి ఎండు మిర్చి కారం టీస్పూను, నీళ్లు కప్పు, పెరుగు ముప్పావు కప్పు, శొంఠి పొడి టీస్పూను, సోంపు పొడి రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి సరిపడా, గరం మసాలా పావుటీస్పూను.

**తయారీ..** ముందుగా పొటాటోలను శుభ్రంగా కడిగి కప్పు నీళు పోసి ఒక విజిల్ వచ్చేంత వరకు ఉడికించాలి. ఉడికిన దుంపలను తొక్కతీసి ఫోర్క్‌తో చిన్న రంధ్రాలు పెట్టుకోవాలి. ఇప్పుడు బాగా వేడెక్కిన ఆయిల్‌లో దుంపలను బంగారు వర్ణం, క్రిస్పీగా మారేంత వరకు డీప్‌ఫ్రై చేయాలి.ఇప్పుడు స్టవ్ మీద మరో బాణలి పెట్టి ఆయిల్ వేసి, వేడెక్కిన తరువాత జీలకర్ర, దాల్చిన చెక్క, నల్ల యాలుక్కాయలు, యాలుక్కాయలు, ఇంగువ వేసి దోరగా వేయించాలి. ?ఇవన్నీ వేగాక స్టవ్ ఆపేసి కశ్మీరి కారం వేసి తిప్పాలి.తర్వాత పెరుగు వేసి ఉండలు లేకుండా చక్కగా కలుపుకోవాలి.ఇప్పుడు శొంఠిపొడి, సోంపు పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి.ఈ మసాలా మిశ్రమంలో డీప్‌ఫ్రై చేసిన బేబీపొటాటోలను వేయాలి. అరకప్పునుంచి కప్పు నీళ్లుపోసి మూతపెట్టి అరగంటపాటు సన్నని మంటమీద మగ్గనివ్వాలి. మధ్యమధ్యలో కలుపుకోవాలి. ˊఅరగంట తరువాత ఆయిల్ పైకితేలుతుంది. ఇప్పుడు గరం మసాలా వేసి తిప్పి దించేయాలి. అన్నం, రోటీలలోకి ఇది మంచి సైడ్ డిష్‌గా పనిచేస్తుంది.

**రోగన్ జోష్ కావలసినవి:** మటన్ ముక్కలు అరకేజీ, పెరుగు కప్పు, ఉప్పు రుచికి సరిపడా, ఆవనూనె అరకప్పు, నల్ల యాలుక్కాయలు రెండు, సాధారణ యాలుక్కాయలు నాలుగు, లవంగాలు నాలుగు, దాల్చిన చెక్క అంగుళం ముక్క, బిర్యానీ ఆకు ఒకటి, మిరియాలపొడి అరటీస్పూను, సోంపు పొడి టీస్పూను, ఇంగువ అరటీస్పూను, కశ్మీరీ ఎండుమిర్చికారం రెండు టీస్పూన్లు, రత్నజోట్ (ఒక రకమైన వేరు, రంగుకోసం వాడుతారు) అరంగుళం ముక్క, కొత్తిమీర గార్నిష్ కు సరిపడా

**మ్యారినేషన్ కోసం:** సోంపు గింజలు టీస్పూను, దాల్చిన చెక్క పొడి పావు టీస్పూను, కశ్మీరీ ఎండు మిర్చికారం టీస్పూను, మిరియాల పొడి అరటీస్పూను, యాలుక్కాయ పొడి అరటీస్పూను.

**తయారీ..** మటన్ ముక్కలను నాలుగైదు సార్లు శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వడగట్టాలి.మటన్ ముక్కలకు మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలు, కొద్దిగా ఉప్పు వేసి చక్కగా కలిపి గంటన్నరపాటు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి మందపాటి బాణలిలో ఆయిల్ వేసి వేడెక్కనివ్వాలి. కాగిన తరువాత బిర్యానీ ఆకులు, యాలుక్కాయలు, దాల్చిన చెక్క వంటి మసాలా దినుసులన్నీ వేయాలి. ఇవన్నీ ఒకనిమిషం పాటు వేగిన తరువాత నానబెట్టుకున్న మటన్‌ను వేసి పెద్ద మంట మీద తిప్పుతూ ఉడికించాలి.ఐదు నిమిషాల తరువాత ఇంగువ వేసి తిప్పాలి.తరువాత కప్పు నీళ్లుపోసి కలిపి, మూతపెట్టి సన్నని మంటమీద అరగంటపాటు ఉడికించాలి మరొక గిన్నెను తీసుకుని పెరుగు, కారం, సోంపు పొడి వేసి చక్కగా కలుపుకోవాలి. ఉడుకుతున్న మటన్ మిశ్రమంలో పెరుగు మిశ్రమాన్ని వేసి కలపాలి. ఇప్పుడే రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు రతన్ జోట్‌ను ఒక గిన్నెలో వేసి వేడినూనె పోసి ఐదు నిమిషాల పాటు నానబెట్టాలి. నానిన రతన్ జోట్ మిశ్రమాన్ని ఉడుకుతోన్న మటన్ మిశ్రమంలో వేయాలి.మటన్ ముక్కలు మెత్తబడిన తరువాత కొత్తి మీరతో గార్నిష్ చేస్తే ఎంతో రుచికరమైన రోగన్ జోష్ రెడీ. అన్నం, రుమాలీ రోటీలోకి ఇది చాలా బావుంటుంది.

# విటమిన్ 'ఏ' లోపిస్తే అంతే సంగతులు.. ఇవి తిన్నారంటే!




కొందరిలో ఎన్ని చర్యలు తీసుకున్నా, మొటిమలు తగ్గవు. అలాగే గాయాలు త్వరగా మానవు. కొందరు చిన్నారులలో అయితే ఎదుగుదల సరిగా ఉండదు. విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో ఈ సమస్యలన్నీ కనిపిస్తాయి. మీ పిల్లలు సరిగా ఎగకపోతున్నా, మీకు అయిన గాయాలు త్వరగా మానకపోతున్నా విటమిన్ ఎ లోపించినట్లు భావించాలి.కొందరిలో నిత్యం గొంతు, ఛాతీ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. సీజన్‌తో సంబంధం లేకుండా ఈ సమస్య వేధిస్తుంటుంది. దీనికి కూడా విటమిన్ ఏ లోపం కారణమై ఉండొచ్చు.చిన్నారుల్లో విటమిన్ లోపం ఉంటే ఎదుగుదల సరిగ్గా ఉండదు. కాబట్టి చిన్నారుల ఎదుగుదలలో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోతే చిన్నపిల్లల వైద్య నిపుణులు సంప్రదించడం ఉత్తమం.విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో సంతాన లోపం కూడా ఉండే అవకాశాలు ఉంటాయి. ప్రత్యుత్పత్తి వ్యవస్థ సరిగ్గా పనిచేయాలన్నా విటమిన్ ఎ తగినంత ఉండాలి. కాబట్టి దీర్ఘకాలంగా సంతాన లోపంతో బాధపడేవారిలో ఈ విటమిన్ లోపం ఉండే అవకాశాలు లేకపోలేవు.విటమిన్ ఏ లోపం కారణంగా కంటి సంబంధిత వ్యాధులు వస్తాయని మనందరికీ తెలుసిందే. మరీ ముఖ్యంగా విటమిన్ ఏ లోపం ఎక్కువైతే రే చీకటి వస్తుంది. రాత్రుళ్లు కంటి చూపు సరిగ్గా లేకుంటే విటమిన్ ఏ లోపం ఉందని గుర్తించాలి.కొందరిలో తరుచూ కళ్లు పొడిబారుతుంటాయి. విటమిన్ ఏ లోపం ఉండే వారిలో కనిపించే ప్రధాన లక్షణాల్లో ఇదీ ఒకటి. కాబట్టి ఇలాంటి సమస్య దీర్ఘకాలంగా వేధిస్తుంటే వైద్యులను సంప్రదించాలి.విటమిన్ ఏ లోపం కారణంగా చర్మ సంబంధిత వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా చర్మం పొడి బారుతుంటుంది. దీర్ఘ కాలంగా పొడి చర్మం సమస్య వేధిస్తుంటే విటమిన్ ఏ లోపమని గుర్తించాలి.పైన చెప్పుకున్న లక్షణాలన్నీ విటమిన్ ఏ లోపం వల్లే వచ్చేవే అయినప్పటికీ.. కొన్ని ఇతర అనారోగ్య సమస్యల వల్ల కూడా లక్షణాలు కనిపిస్తుంటాయి. కాబట్టి వీటినే ప్రామాణికంగా తీసుకొని విటమిన్ ఏ లోపమనే నిర్ణయానికి రాకుండా వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

**క్యారట్లు:**విటమిన్ ఏ కి ఉత్తమ ఆహారం క్యారట్లు. క్యారట్ హల్వా అందరికీ ఇష్టమే కానీ, క్యారట్స్ లో ఉన్న పోషకాలు మనకి అందాలంటే మాత్రం పచ్చివి తింటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేదా జ్యూస్ తీసుకుని తాగచ్చు.చిలగడ దుంప: చిలగడ దుంప లో కూడా విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. ఇది మంచి చిరుతిండి. దీనిని ఉడకబెట్టి తినేయవచ్చు. లేదంటే, వీటితో ఇతర రకాల పిండివంటలు చేసుకోవచ్చు. సూప్స్, సలాడ్స్ కూడా బాగుంటాయి. తక్కువ మోతాదులో పచ్చివి తిన్నా మంచిదే. ఆకు కూరలు: ఒకప్పుడు ఆకుకూరలు లేని భోజనం ఉండేది కాదు. మీకు గుర్తుంటే చిన్నప్పుడు ముందు ఆకు కూరలే తినమనేవాళ్ళు కూడా. అయితే, ఆకు కూరల్లో ఉండే పోషకాలన్నీ మనకి అందాలంటే వాటిని సరిగ్గా వండాలి. అంటే, ఎంత తక్కువ వండితే అంత ఎక్కువ మంచిది.గుమ్మడికాయ: తియ్య గుమ్మడికాయ పులుసు తినని వారు ఉండరు. తియ్య గుమ్మడి ఎంత రుచిగా ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. ఒక్క పులుసే కాదు, తియ్య గుమ్మడి తో సూప్స్, పైస్, స్నాక్స్ వంటివి చేసుకోవచ్చు. తియ్యగుమ్మడిలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది.పాలు: మనందరం చిన్న పిల్లలకి రెగ్యులర్ గా ఒక గ్లాస్ పాలు ఇస్తాం. పాలలో కాల్షియమే కాదు విటమిన్ ఏ కూడా ఉంటుంది. పిల్లలతో పాటూ పెద్ద వాళ్ళు కూడా ఒక గ్లాస్ పాలు తాగడం వల్ల ఎన్నో డిసీజెస్ నించి రక్షింపబడతాం.టొమాటో: టొమాటో మన వంటల్లో నిత్యం ఉండే పదార్ధమే. పప్పు, కూర, రసం, పచ్చడి ఎందులోనైనా అందులో కొంచెం టొమాటో ఉంటే వచ్చే రుచే వేరు. పైగా ఇవన్నీ కేవలం టొమాటో తోనే కూడా చేసుకోవచ్చు. విటమిన్ ఏ మాత్రమే కాక టొమాటో లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలం గా ఉన్నాయి. ఇవి కాన్సర్ సెల్స్ పెరగకుండా అడ్డుకుంటాయి. ఇందులో ఉండే క్రోమియం బ్లడ్ షుగర్ లెవెల్స్ ని అదుపులో ఉంచుతుంది. విటమిన్ ఎ ను పొందడం కోసం ట్యాబ్లెట్లు, ఇతర సప్లిమెంట్లపై ఆధార పడటం కన్నా, అది మెండుగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం ఉత్తమం.

## వయసు పెరుగుతున్న కొద్దీ పీరియడ్స్‌లో

# మార్పులు.. ఇలా కనిపెట్టండి




మహిళల్లో పీరియడ్స్ రావడం సహజం. ఈ పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తే అది వారి ఆరోగ్యాన్ని సూచిస్తుందని చెప్పాలి. అయితే, పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం, ఆలస్యం అవడానికి చాలా కారణాలుంటాయి. మహిళల వయసు పెరుగుతున్న కొద్దీ రుతుస్రావ చక్రంలో మార్పులు కనిపిస్తుంటాయి. వయసు పెరిగాక పీరియడ్స్ క్రమబద్ధతలో మార్పు కనిపిస్తూ ఉంటుంది. రక్తస్రావం క్రమరహితంగా కావడం, ఎక్కువ రోజుల పాటు రక్తస్రావం జరుగడం వంటి వాటిని గుర్తించి అర్థం చేసుకునేందుకు పీరియడ్స్‌ను ట్రాక్ చేస్తుండాలి.చాలా మంది మహిళలు పెండ్లి తర్వాత ఎంతో కొంత లావెక్కుతుంటారు. ఇది వారి రుతుక్రమాన్ని ప్రభావితం చేస్తుంది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఎక్కువగా ఉన్నవారిలో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అయినప్పటికీ, అధిక బీఎంఐ హైపోథాలమస్-పిట్యూటరీ-ఒవారియన్ (హెచ్‌పీఓ) ఆక్సిస్ కార్యాచరణను ప్రభావితం చేస్తుందని సూచించడానికి ఆధారాలు కూడా ఉన్నాయి. అండాల విడుదలకు సహకరించే ఫోలికల్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్రావం కోసం ఈ ఆక్సిస్ బాధ్యత వహిస్తుంది.స్ట్రెస్ హార్మోన్స్ పెద్ద వారిలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసాల్‌ను శరీరం అధిక స్థాయిలో ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఇది పీరియడ్స్ నడిచే విధానాన్ని శాశ్వతంగా మార్చవచ్చు. కొన్నిసార్లు తేలికపాటి నుంచి తీవ్రమైన తిమ్మిర్లు, భారీ రక్తస్రావం లేదా రెండింటికి కూడా కారణంగా నిలుస్తుంది. ఒత్తిడి హార్మోన్లు నిలిచిపోగానే ఈ సమస్యలు కూడా తగ్గిపోతుంటాయి. అయితే ఈ లక్షణాలను స్థిరంగా, ఎక్కువ కాలం పాటు అనుభవిస్తున్నట్లయితే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. స్ట్రెస్ హార్మోన్స్ పీరియడ్ బ్లడ్ నాణ్యతను కూడా ప్రభావితం చేస్తాయి. అధిక కార్టిసాల్ స్థాయిలు రక్తం మరింత జిగటగా మారేందుకు సహకరించవచ్చు. ఫలితంగా రక్తం సిరల్లో సులభంగా ప్రవహించదు. ప్రతి నెల క్రమం తప్పకుండా అండం ఉత్పత్తి జరుగనిపక్షంలో గర్భం పొందలేరు. అదే వయసు మహిళల్లో అండాశయాలు అండాల ఉత్పత్తికి సిద్ధమయ్యేందుకు తీసుకునే సమయం తగ్గిపోతుంది. అండాల ఉత్పత్తి క్రమం తప్పకుండా మిస్ అయితే పీరియడ్స్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఓవేరియన్ రిజర్వ్ అనేది స్త్రీ తన అండాశయంలో నిల్వ చేసిన గుడ్ల సంఖ్యను సూచిస్తుంది. అండాశయ నిల్వలు ఎక్కువగా ఉన్న స్త్రీలలో పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. గర్భాశయ ద్రవం ద్వారా ఈత కొట్టే స్పెర్మ్ ఫలదీకరణ బిందువుల కోసం వెతుకుతాయి. గర్భాశయంలో స్పెర్మ్, గుడ్డు కలిసి ఫలదీకరణం చెందడం ద్వారా పిండం తయారవుతుంది. అయితే మహిళ వయసు పెరిగాక ఇలా జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. అంటే.. అండాశయాలు గుడ్లను ఉత్పత్తి చేస్తూనే ఉంటాయి, కానీ అవి ఫలదీకరణం చేయడానికి సరిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నమాట. అండాల ఉత్పత్తి తదుపరి కాలానికి మధ్య ఉండే సమయమే లూటియల్ దశ. ఈ దశ చివరిలో అండాశయం ప్రొజెస్టెరాన్‌ను విడుదల చేస్తుంది.

ఇది గర్భాశయ గోడను చిక్కగా చేయడమే కాకుండా గర్భాశయాన్ని గర్భధారణ కోసం సిద్ధం చేస్తుంది. షార్ట్ లూటియల్ ఫేజ్ అంటే పీరియడ్స్ సైకిల్ చివరలో గర్భాశయ గోడలో ఎక్కువ రక్తం ఉందని అర్థం. ఇది అసాధారణమైన తిమ్మిర్లను కలిగిస్తుంది. పెద్ద వయసు వారిలో షార్ట్ లూటియల్ దశ వంటి మార్పులను గుర్తించవచ్చు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా ఎక్కువ నొప్పి లేదా క్రమరహిత రక్తస్రావం కలిగిన సందర్భాల్లో వైద్యనిపుణులను సంప్రదించేందుకు వీలు చిక్కుతుంది.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

## డాక్టర్ దాసి నాగరాజుకు అభిమానుల సన్మానం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఇటీవల జర్మన్ యూనివర్సిటీచే ఢిల్లీలో డాక్టరేట్ అవార్డు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజును బుధవారం నిజాంపేట్ లోని ఆయన కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ దాసి నాగరాజు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కారుణ్య వెల్ఫేర్ సొసైటీని స్థాపించి కరోన కష్టకాలంలో సైతం పేదలకు ఆహార ధాన్యాలు, మాస్కులు, శానిటైజర్ల పంపిణీతోపాటు అనేక రకాల సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, తమ సేవలను గుర్తించి జర్మన్ యూనివర్సిటీ వారు తనకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ దాసి నాగరాజు పేర్కొన్నారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల కారుణ్య వెల్ఫేర్ సొసైటీ టీం సభ్యుల కృషి ఎంతగానో ఉందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఒక వృద్ధాశ్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఝాన్సీ రాణి, ఆర్గనైసింగ్ సెక్రెటరీ ఎం. జోసెఫ్, ఎన్.ఎం.సీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్, కాంగ్రెస్ నాయకులు రామచంద్ర నాయక్, బిజెపి నాయకులు శ్రీనివాసులు, సైదులు, పురుషోత్తం రెడ్డి, బిక్షపతి యాదవ్, శివ, పాత్రికేయ మిత్రులు ప్రసాద్, విష్ణు కారుణ్య వెల్ఫేర్ సొసైటీ టీం వెంకటేశ్వరరావు, విస్తసిస్ మేనేజింగ్ పార్టనర్ ప్రకాష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధాంతాల పార్టీ బిజెపి కార్యకర్తను సిఎం చేసిన మోడీ ఆర్కే

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పన్నెండు స్థానాలలో విజయం.**

**దేశం, ప్రజలు కోసం అహర్నిశలు శ్రమించే పార్టీ కేవలం బిజెపి పార్టీ ఆర్కే.**

**ఏడు పదులు స్వాతంత్ర్యంలో కాంగ్రెస్ చేసింది శూన్యం, తొమ్మిది ఏళ్లల్లో ప్రపంచ స్థాయిలో ముందు వరుసలో ఉన్నాం.**

**తెలంగాణలో మల్కాజిగిరి పార్లమెంటు స్థానం హాట్ టాపిక్ గా మారింది.**

**మల్కాజిగిరి యంపీ పోటీలో ముప్పై రెండు మంది ఉన్నారు.**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశం కోసం అహర్నిశలు శ్రమించే కష్టపడే తత్వం కేవలం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలకు ఉందన్నారు. అలాగే సిద్ధాంతాల పార్టీ బిజెపి, కింది స్థాయి నుంచి కష్టపడి పార్టీ కోసం పని చేసే వారికి న్యాయం చేస్తుందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిల్ మెంబర్ రామకృష్ణ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా చేపట్టిన భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర రేపు కంటోన్మెంట్ కి రానున్నట్లు భాజపా రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు, కంటోన్మెంట్ సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పేర్కొన్నారు. బోయిన్ పల్లిలో ప్రారంభం కానున్న విజయ సంకల్ప యాత్ర నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో భాజాపాను బలోపేతం చేసే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి భాజపాను అధికారంలోకి తీసుకురావడంతో పాటు రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు గెలిచేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి భాజపా తరపున టికెట్ ఆశిస్తున్నట్లు ఆయన విలేకరులతో పంచుకున్నారు. ఢిల్లీలో అధిష్టానాన్ని కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం కోసం భాజపాలో పోటీ అధికంగా ఉందని ఇతర పార్టీల నుండి కూడా పలువురు నాయకులు మల్కాజిగిరి స్థానం కోసం పావులు కదుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఏదేమైనా ఈ సారి ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యారంటీ అని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ నియోజకవర్గంలో బిజెపి విజయ సంకల్ప యాత్ర పై ప్రజలకు మరింత చేరువై తున్నట్టు ఆర్కే వివరించారు. రేపు జరగబోయే ఎంపీ ఎన్నికల్లో భాజపా పదిహేడు లో పన్నెండు స్థానాలు గ్యారంటీ అన్నారు రామకృష్ణ. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోపు బిఆరెఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా చేరికలు ఉండబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.ఎన్.శ్రీనివాస్, అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గవర్నరు కు ఆహ్వానం

**మార్చి 1 నుంచి 11 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు**

**పలువురు ప్రముఖులకు ఆహ్వానం**



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు గురుమహాంతు ఉమామహేష్, అర్చకస్వాములు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో గవర్నర్ కి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మ వార్ల చిత్రపటం, అందజేయడం జరిగింది.

## ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుండి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్ ) వెంకటాపురం మండలంలోని ఎదిర గ్రామపంచాయతీ నుండి వెంకటాపురం గ్రామ పంచాయితీ వరకు ప్రతి గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు ఒక కోటి పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ ప్రాంత ప్రజలు నన్ను గెలిపించినందుకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూడా నేనే తీసుకుంటానని ఎన్నికల ముందు మాట ఇవ్వడం జరిగింది. ఈరోజు మాట నిలబెట్టుకుంటున్నాము ఇక ముందు కూడా వెంకటాపురం వాజేడు మండలాలను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తీసుకుంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదే బోయిన బుచ్చయ్య మండల అధ్యక్షులు గంప రాంబాబు బిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఎంపీపీ చెరుకురి సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి మురళి అధికార ప్రతినిధి డర్ర దామోదర్ సీనియర్ నాయకులు వేల్పూర్ లక్ష్మీనారాయణ ముడుంబా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పునెం శ్రీదేవి పూజారి ఆదిలక్ష్మి గంగ ఉపసర్పంచ్లు డర్ర శివరాణి బానారి సమ్మక్క సతీష్ గడ్డం వివేక్ దేక్క శేఖర్ ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం క్షేత్రంలో ప్రారంభమైన మహాశివరాత్రి శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ

**- భక్తుల సౌకర్యార్థం 15 రోజుల పాటు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్) జ్యోతిర్ముడి సమర్పణను పురస్కరించుకుని మనోహర గుండం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజదికాలు జరిపించబడ్డాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లను రథవీధిలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి శివదీక్ష శిబిరాలలో వేంచేబు చేయించడం జరిగింది. అనంతరం దీక్షా శిబిరాలలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారలతో పూజాదికాలు నిర్వహించబడ్డాయి. శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు కూడా శిబిరాలలోని దేవతామూర్తులకు త్రికాలలో శాస్త్రోక్తంగా పూజాదికాలు



జరుపబడతాయి. అనంతరం దీక్షా శిబిరాలలోని హోమగుండానికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపించి హోమాగ్నిని ప్రజ్వలింపజేశారు. తరువాత శివదీక్షాదారులు నమశ్శివాయ పంచాక్షరీ నామస్మరణతో శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జ్యోతిర్ముడి సమర్పణానంతరం ఆవునెయ్యి, నారికేళం మొదలుగాగల ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా భక్తులు సమర్పించడం జరుగుతోంది. కాగా శివదీక్షను స్వీకరించిన భక్తులకు చంద్రవతి కల్యాణమండపం నుండి ఆలయ తూర్పు మాడవీధి ద్వారా ప్రత్యేకదర్శనము క్యూలైన్ ద్వారా నిర్ణీత వేళలో స్వామివార్ల దర్శనం కల్పించబడుతుంది . అధిక సంఖ్యలో దీక్షావిరమణ చేసే భక్తుల కోసం మూడు వంతులుగా పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించబడ్డాయి. ఈ సిబ్బంది అంతా శివదీక్షా శిబిరాలలో నిరంతరం ప్రత్యేక విధులు నిర్వహిస్తారు. కాగా మన పురాణాలలోను, వ్యవహారిక గాథల్లోనూ ఈ శివదీక్షా ప్రాశస్త్యం ఎంతగానో చెప్పబడింది. జగజ్జనని పార్వతి శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, పాండవమధ్యముడైన అర్జునుడు శివదీక్షను స్వీకరించినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. చారిత్రకంగా కూడా ఈ శివదీక్షకు ఆధారాలు ఉండటం విశేషం. బాదామి చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు ఆంగ్లశకం 660 సంవత్సరంలో శివమండల దీక్షను స్వీకరించినట్లు గాను మరియు దీక్షను ఇచ్చిన శివగురువు సుదర్శనాచార్యునికి వంగూరు సీమలోని (నేటి మహబూబ్నగర్ జిల్లా) ఇపరుంకల్ అనే గ్రామానికి గురుదక్షిణగా ఇచ్చినట్లుగాను, అలంపూరు మండలంలోని ఆముదాలపాడులో లభించిన విక్రమాదిత్యుని తామ్రశాసనం చెబుతోంది. ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో మార్చి 3 న సిద్ధం సభ

**బాపట్ల** బాపట్ల జిల్లా మేధరమేట్ల జాతీయ రహదారి వద్ద మార్చి 3 న నిర్వహించ తలపెట్టిన సిద్ధం సభ మార్చ్ 10వ తేదీన జరిపాలని పార్టీ నిర్ణయించిందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సిద్ధం సభలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది. మేధరమేట్ల సిద్ధం సభకు వచ్చేందుకు ఇప్పటివరకు 7 లక్షల పైగా ఇప్పటి వరకు సంసిద్ధత తెలిపారు. మొత్తం 15 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. 98 ఎకరాలలో సభ ప్రాంగణంలో సభను ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ కోసం కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నాం. 6 జిల్లాల గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం,నెల్లూరు,తిరుపతి పార్లమెంటు జిల్లాల నుండి పెద్ద ఎత్తన ప్రజలు హాజరవుతారు. ప్రభుత్వ పథకాలు ,పాలన పై పార్టీ కేటర్,ప్రజలకు అధినేత జగన్మోహన్ రెడ్డి సభలో దిశా నిర్ధేశం చేస్తారు. మార్చ్13,14 తేదీలలో ఎన్నికల ప్రకటన వచ్చే అవకాశం. ఏప్రిల్ రెండో వారం లో ఎన్నికలు ఉండవచ్చు. సిద్ధం సభలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చూస్తాం. పేద వర్గాల తో పాటు అగ్రకులాల లో కూడా వైస్సార్సీపీ పై అపూర్వ స్పందన ఉంది. ప్రభుత్వం పథకాలు గురించి సిద్ధం సభల్లో వివరిస్తున్నామని అన్నారు. గతంలో ఏ రాజకీయ పార్టీ కానీ, ప్రభుత్వం కానీ చేయని విధంగా జగన్ ప్రభుత్వం పాలన చేసింది. ప్రజల స్పందన చూస్తే 175 కి 175 సీట్లు వస్తాయనే నమ్మకం మాకు ఉంది. మేధరమేట్ల సిద్ధం సభలో 3 గంటలకు ముఖ్యమంత్రి ,పార్టీ అధినేత ప్రసంగిస్తారు, 5 గంటలకు సభ ముగుస్తుంది. మేనిఫెస్టో పై కసరత్తు జరుగుతోంది. మేనిఫెస్టో అతి త్వరలో విడుదల చేస్తాము. సిద్ధం సభలోపే అన్ని సీట్లు ప్రకటించడం జరుగుతుంది.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



మంథని( ప్రశ్న న్యూస్)మంథని పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎడ్యు ఫేర్ నిర్వహించడం జరిగింది. దీనివల్ల పాఠశాలలోని విద్యార్థులందరికీ మేధాశక్తి పెంపొందుతుంది అంతేకాకుండా స్నేహం ఐకమత్యము పెరుగుతుంది. సర్ సివి రామన్ నోబెల్ బహుమతి పొందిన. రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజు



కాబట్టి జాతీయ సైన్స్ డే గా నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఆనందదాయకం కార్యక్రమంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన నమూనాలను తయారు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- ముఖ్యఅతిథిగా పాల్గొని సైన్స్ ఫెయిర్ ను తిలకించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త,నోబెల్ గ్రహీత శ్రీ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో,ఈ రోజు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శన ( సైన్స్ ఫెయిర్) ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి,తిలకించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త,నోబెల్ గ్రహీత శ్రీ సివి రామన్, అని అన్నారు. ఈ రోజు శ్రీ చైతన్య పాఠశాల లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి ఈ ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన సాంకేతిక ,సాంస్కృతిక, పర్యావరణ ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులును ప్రత్యేకంగా అభినదించి ఎంతగానో మెచ్చుకున్నారు. విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక చక్కటి వేదిక అని, ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుంది, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని ,విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, కాశినాథ్ యాదవ్, చంద్రమోహన్ సాగర్, విద్య సాగర్, యశ్వంత్,సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లో గల ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో రాజస్థాని మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రం ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవి తాపం ను తగ్గిస్తూ, ప్రజల దాహం తీర్చేందుకు సహాయపడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, కాశినాథ్ యాదవ్,చంద్రమోహన్ సాగర్, విద్యాసాగర్, సంపత్, యశ్వంత్, గిరిదారి లాల్, మనోహర్ లాల్,రాం ప్రసాద్,రామచంద్ర,రాజేష్, రాంనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# సంకటాలు తొలగించే సంకష్ట హర చతుర్థి

## అందంగా అలంకరించిన శ్రీ మహాగణపతి దేవాలయం



మంథని( ప్రశ్న న్యూస్ ) ప్రతి మనిషి తన ధైర్యం జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శు భం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రులవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాటు చేశారు.

# బోయిన్ పేట్ నాగులమ్మ గుడికి 20,000 రూపాయల విరాళం అందజేత



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని కీ,,శే,, సీతారాం రెడ్డి గారి పేరు మీద వారి మనుమడు ,కరిష్మా అమిత్ బోయిన్ పేట్ నాగులమ్మ గుడి కి వారి కుటుంబ సభ్యుల తో వచ్చి దర్శించుకొని 20,000/ రూపాయలు విరాళం అందజేశారు..విరాళం అందుకున్న నాగులమ్మ ఆలయ కమిటీ సభ్యులు కరిష్మా అమిత్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు..

# ఏక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.

మంథని( ప్రశ్న న్యూస్) సి.వి.రామన్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏ క్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు దీనిలో భాగంగా అనేక ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. సకశేరుకాలలోని ఊపిరితిత్తులు గుండె జీర్ణవ్యవస్థ విసర్జక వ్యవస్థ వంటి అవయవ వ్యవస్థలను ప్రదర్శించడం జరిగింది. హైడ్రిల్లా ప్రయోగం అయోడిన్ టెస్ట్ ఆకుపై హైడ్రోక్లోరిక్ యాసిడ్ యొక్క ప్రభావాన్ని చూపించు ప్రయోగం కార్బోహైడ్రేట్స్ పై సెలవా ప్రభావాన్ని చూపించి ప్రయోగం వంటి అనేక ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది.





అనంతరం పాఠ్య అంశాలతో కూడిన రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది. గుండె నిర్మాణం విసర్జక వ్యవస్థ నిర్మాణం మూత్రపిండం నిలువు కోత నాడి కణం పుష్పం, టమేటా కణంలోని కణాంగాలు మైటోకాండ్రియా హరిత రేణువు వంటి పాఠ్యాంశాలను విద్యార్థులు రంగవల్లుల రూపంలో ప్రదర్శించడం జరిగింది అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సివి రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పూలమాలవేసి మాట్లాడుతూ మన భారత సంస్కృతిలో భాగమైన రంగవల్లులను పాఠ్యాంశాల రూపంలో బోధించడం వల్ల విద్యార్థులు సులభంగా పటాలు గీయడమే కాకుండా వాటిని ఎక్కువ కాలం గుర్తుపెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. ప్రయోగాలను ప్రత్యక్షంగా వీక్షించడం వల్ల చేయడం వల్ల ఆ ప్రయోగాలు సులభతరం కావడమే కాకుండా మరెన్నో కొత్త ప్రయోగాలు చేయడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దొంతుల కుమార్ సుచిత్ర జ్యోష్ణ పాల్గొన్నారు

# మంతిని మున్సిపల్ చైర్ పర్సన్ తొలిసారి దళిత మహిళకు దక్కేనా?



మంథని( ప్రశ్న న్యూస్ ) ఫిబ్రవరి 16వ తారీకు మంథని మున్సిపాలిటీ లో చైర్పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో. కొత్త చైర్ పర్సన్ ను మంథని మున్సిపాలిటీకి ఎన్నుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిలో భాగంగా బి ఆర్ఎస్ పార్టీ నుండి హస్తం గూటికి చేరిన దళిత కౌన్సిలర్ నక్క నాగేంద్ర పేరు ప్రముఖంగా వినబడుతుంది దీనికి కారణం మంథని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు ఎత్తుకున్న బహుజన వాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే తప్పకుండా చైర్ పర్సన్ పదవి దళిత మహిళకు కేటాయించాలని అధిష్టానం యోచిస్తుందని ప్రముఖంగా వినబడుతుంది. ఇంతకుముందు వార్డ్ మెంబర్ ప్రస్తుతం కౌన్సిలర్ గా ఉండి ప్రతి ఎలక్షన్స్ లో బి ఆర్ఎస్ పార్టీకి మంతని మునిసిపాలిటీలో అత్యధిక మెజారిటీ రావడంలో కీలకపాత్ర పోషించిన నాగేంద్ర –శంకర్ ను చైర్పర్సన్ చేయడం ద్వారా దళిత సామాజిక వర్గానికి దగ్గరగా అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అలాగే చాలా కాలం నుండి శ్రీధర్ బాబుకు సన్నిహితంగా ఉన్నటువంటి పెంద్రు రమాదేవి సురేష్ ,,మాజీ చైర్పర్సన్ కాపు సామాజిక వర్గానికి చెందినటువంటి కొట్టే పద్మ రమేష్ , గౌడ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేముల లక్ష్మి–సమ్మయ్య,కూడా చైర్ పర్సన్ బరిలో ఉన్నట్టుగా తెలుస్తుంది, ఏది ఏమైనా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు మదిలో ఎవరు ఉన్నారు ఆశీస్సులు ఎవరికి అందుతాయో వేచి చూడాల్సిందే మంథని ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు

# అరకు కాఫీ రుచి చూసిన నారా భువనేశ్వరి

**అరకు** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరి బుధవారం అరకు లో పర్యటించారు. అరకు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా అరకు కాఫీని నారా భువనేశ్వరి రుచి చూశారు. అరకు సెంటర్లోని అరకు గోల్డ్ కాఫీ సెంటర్ వద్ద అరకు కాఫీ తాగారు. అరకు కాఫీ గొప్పతనాన్ని భువనేశ్వరికి వివరించిన స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దొన్నుదొర. చంద్రబాబు పాలనలో కాఫీ తోటలను ప్రత్యేకంగా ప్రోత్సహించారని భువనేశ్వరికి వివరించారు దొన్నుదొర. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాఫీ తోటల పెంపకాన్ని గాలికొదిలేశారని అన్ఆరు. అరకు పర్యటక ప్రదేశాన్ని కూడా జగన్ సర్కార్ పట్టించుకోవడంలేదని భువనేశ్వరికి న్నుదొర తెలిపారు. అరకు ప్రకృతి అందాలను, ఆహ్లాదకరమైన ప్రదేశాలను కూడా భువనేశ్వరి పరిశీలించారు. అరకును పర్యాటక ప్రదేశంగా ప్రోత్సహించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆమె అన్నారు.

# సూర్యాపేట రోడ్డు ప్రమాదంపై మంత్రి కోమటిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం

**హైదరాబాద్** సూర్యాపేట జిల్లా మోతే రహదారిపై ఆర్టీసీ బస్సు – ఆటో ఢీకొన్న ప్రమాదం పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. × మృతుల కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటాం. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.

# మార్చి 2న ఆర్జీవీ వ్యూహం సినిమా విడుదల

**- వ్యూహం సినిమాకు తొలగిన సెన్సార్ అడ్డంకులు**

**హైదరాబాద్** రాం గోపాల్ వర్మ నిర్మించిన వ్యూహం సినిమా మార్చి 2విడుదల కానుంది. ఆ సినిమాకు సెన్సార్ అడ్డంకులు తొలగిపోయాయి. టీడీపీ అభ్యంతరాలతో 3 సార్లు సెన్సార్ కు వ్యూహం వెళ్ళింది. సినిమాలో 22 చోట్ల మ్యూట్ లు, రెండు సన్నివేశాల తొలగించారు. సినిమాలో పాత్రలకు పెట్టిన చంద్రబాబు, పవన్, జగన్ పేర్లను సెన్సార్ బోర్డు మార్పించింది. జగన్ రాజకీయ జీవితాన్ని వ్యూహం పేరుతో ఆర్జీవీ తెరకెక్కించారు. ఇప్పటికే వ్యూహం సినిమా విడుదల రెండుసార్లు వాయిదా పడింది.

# ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడిన దొంగలు

**నంద్యాల** నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ లో తాళం వేసిన ఇంట్లో తెల్లవారుజామున దొంగలు చోరీకి పాల్పడ్డారు. భార్యాభర్తలు ఇంటికి తాళం వేసి,మదురై( తమిళ నాడు) తీర్థయాత్రలకు వెళ్లారు. విష యం గమనించిన దొంగలు ప్రధాన రహదారిపై ఉన్న ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమానులు వచ్చిన తర్వాత చూస్తేగాని ఇంట్లో ఎంత నగదు,బంగారం అపహరణకు గురైందో విషయం తేలనుంది. ఘటనా స్థలం చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వైసీపీ కి రాజీనామా

**నెల్లూరు** నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వైకాపాకి కి రాజీనామా చేసారు. రూప్ కుమార్ తొ పాటు నలుగురు కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, సీనియర్ నాయకులు వైసిపీకి రాజీనామా చేసారు. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ పురుడు పోసుకున్నప్పటి నుండి వైసిపీ పార్టీకి సేవ చేసాను. పార్టీ కోసం పని చేసిన మేము బయటకు రావడం భావోద్వాగానికి గురి చేస్తుంది. ఈ మధ్య కాలంలో జరిగిన పరిణామాలు మనసును బాధించాయి. పార్టీ కోసం కష్టపడ్డాం, పోరాడాం.. పార్టీ మాది అనుకున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీకి రాజీనామా చేస్తున్నాం. నన్ను ఆదరించిన నెల్లూరు నగర ప్రజలను మరువలేను, సహచర నాయకులకు కృతజ్ఞతలు. భవిష్యత్ రాజకీయ నిర్ణయం మా అనుచరులతో చర్చించి నిర్ణయం తీకుంటాము. నెల్లూరు నగర వైసిపీ అభ్యర్థి ఖలీల్ వలన పార్టీ నుండి దూరం కావడం లేదు. ఖలీల్, నేను దశాబ్దాలుగా కలసిమిలసి తిరిగామని అన్నారు.

# అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలో పట్టాలు ఇవ్వాలి



**బద్వేలు** గోపవరం మండలం గోపవరం పంచాయతీలో సర్వేనెంబర్ 1624 సర్వే నంబర్ 1557 లో సర్వే నంబర్లను జగనన్న కాలనీలో చేర్చి ,ఆ సర్వే నంబర్లలో అర్హులైన పేదలందరిని గుర్తించి ఇంటి పట్టాలు ఇచ్చి పక్క గృహాలు మంజూరు చేయాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం బద్వేల్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ జకరయ్య, ఎస్సీ మాల్టింగ్ కమిటీ మెంబర్ నారాయణ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపవరం మండలం బద్వేల్ పట్టణానికి అనుసంధంగా రోజురోజుకు గోపవరం బద్వేలు రెండు కలిసి విస్తరిస్తున్నది .ఇందులో జనాభా పెరుగుతున్నది .అందులో భాగంగా గోపవరం మండలం సర్వే నంబర్ 1624 లో 2819 ఎకరాలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి .ఈ సర్వే నెంబరు రెవెన్యూ ఆఫీసు సిద్ధమ్మ పేరంటాల దగ్గర ఉన్నది అని , అదేవిధంగా సర్వే నెంబర్ 1557లో గోపవరం మండలం ప్లే వుడ్ సెంచరీ పక్కనే ఉన్నదని, ఈ సర్వే నంబర్ లో 15 ఎకరాలు ఉన్నట్టు లెక్కలు చెబుతున్న అందులో 50 సెంట్లనులను రెవిన్యూ పెట్రోల్ బంకు కేటాయించినట్లు, మిగిలిన 14నర ఎకరా, సర్వే నంబర్ 1624 లో 20 ఎకరాలు కేటాయించి, జగనన్న కాలనీలకు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇవ్వాలని వారు కోరారు. అయితే ఇప్పటికే వివిధ ప్రాంతాలలో స్థానికులను కాకుండా స్థానికేతరులతో గుడిసెలు వేయడంతో స్థానికులకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు .గోపవరం బద్వేలు కలిసిపోతుండడంతో ఈ రెండు మండలాల పరిధిలోని అర్హులను గుర్తించి ఈ సర్వే నంబర్లలో ఒక పెద్ద కాలనీగా నిర్మించాలని వారు కోరారు .

ఈ సర్వే నంబర్లలో ఒక కాలనీకి వైయస్సార్ కాలనీ అని ,మరొక సర్వే నెంబర్లలో ఆ కాలనీకి దివంత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య గారి పేరు పెట్టాలని వారు కోరారు. అదే విధంగా ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు ,ఎమ్మెల్యే సుధా మేడం గారు ,జడ్పీటీసీలు ఎంపీటీసీలు మిగతా ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించకపోతే పార్టీలకు అతీతంగా పేద మధ్యతరగతి ప్రజలతో పెద్ద ఎత్తున ఈ సర్వే నంబర్లలో ఇండ్లు నిర్మిస్తామని వారు హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం నాయకులు దళిత సంఘ నాయకులు యువజన నాయకులు రామరాజు బాబు, చంద్రపాల్ జయపాల్, సుబ్రహ్మణ్యం ,పాండు ,నారాయణ కళ్యాణ్ ,శివరాం ,జయరామరాజు మునయ్య, విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు

# పరవాడ వారం సంతకీ ట్రాఫిక్ కష్టాలు



**పరవాడ** మండల కేంద్రం అయ్యిన పరవాడ లో ప్రతి మంగళవారం మార్కెట్ జరుగుతుంది దీనికి చుట్టూ పక్కల గ్రామాలు నుంచి రైతులు కూరగాయలు,ఆకుకూరలు వ్యాపారం నిమిత్తం సంత వచ్చి వ్యాపారం చేసికొంటూ ఉంటారు.అయ్యితే ఈ సంత పరవాడ గ్రామం నుంచి అటుగా వెళ్లే వాహనదారులు కు వాహనాలకు ఇబ్బందిగా తయారీ అయ్యింది.వ్యాపారం చేసుకొనే వారు ప్రధాన రహదారి మీదే వ్యాపారాలు చేస్తున్నా పంచాయతీ అధికారులు కానీ పోలీస్ సిబ్బంది కానీ ఏమి పట్టి పట్టనట్టులు ఉంటున్నారు.గతంలో పంచాయతీ ఆఫీస్ కి ముందుగా ఉండే దుకాణాలు వెన్నక్కి యుద్ధప్రాతిపాతిక మీద మార్పించారు అయ్యితే కాలం గడిచిన కొద్ది మళ్ళీ అదే స్థలంలో వ్యాపారం చెయ్యడానికి పంచాయతీ పాలకవర్గం అనుమతి ఇచ్చారు.గతంలో ఎన్నో ఏళ్ళు నుంచి ఇక్కడ ఉన్న దుకాణంలు వెన్నక్కి పంపించి మళ్ళీ కొత్తగా దుకాణాలు పెట్టుకోవడానికి ఎలా అనుమతి ఇస్తారు అని సంతలో ఉన్న దుకాణదారులు మండిపోదుతున్నారు.సంతలో ఆశీలు వసూలు చేసే వాళ్ళు వసూలు చేసే డబ్బులు మీద ఉండే తీపి రైతులు వ్యాపారం చేసుకొనే పరిస్థితి మీద లేదు అని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. సంతలో ప్రధాన రహదారి మీదే రైతులు వ్యాపారాలు చేస్తూ ఉండడం వలన వాహనాలకు రాకపోకలుకు ఇబ్బంది కల్గుతుంది. దీనిపై పంచాయతీ అధికారాలు,పోలీస్ శాఖ వారు దృష్టి పెట్టి ట్రాఫిక్ సమస్యకు పరిస్కారం చూపిస్తారు అని వాహనాధారులు,ప్రజలు కోరుతున్నారు.

## పైడమ్మ పండుగ సమావేశంలో

# అదృశ్యమైన మూడవ కన్ను



**పరవాడ :** :మండల కేంద్రమైన పరవాడలో గల శారదా కళా మందిరంపై వచ్చే నెల లో జరగబోయే గ్రామ ఆరాధ్య దైవం శ్రీపైడితల్లమ్మ పండుగ సమావేశం ఆదివారం జరిగింది. ప్రతి ఏటా పండుగ సమావేశంలో గ్రామంలోని ముఖ్యమైన ముగ్గురు నాయకులు ప్రత్యర్థులుగా ఉన్నప్పటి నుండి విధిగా పాల్గొనడం జరుగుతుండేది. కాని ఆదివారం జరిగిన సమావేశానికి గ్రామంలోని ముఖ్య నేత దుమ్మా కొట్టడం జరిగింది. దీనితో గ్రామస్తులలో కొంత అయోమయం నెలకొంది. దీనికి కొనసాగింపుగా గ్రామ సర్పంచ్ సమావేశంలో మాట్లాడుతూ పైల అప్పారావు గ్రామ సర్పంచుగా ఉన్నప్పుడు అమ్మవారికి వచ్చిన వస్తు, వగైరాలు తనకు ఈ మధ్యనే ఇవ్వడం జరిగిందని, మరి మాజీ సర్పంచ్ చుక్కా కాలంలో అమ్మవారికి వచ్చిన కానుకలు గురించి ప్రశ్నార్థకంగా మాట్లాడారు. దీనితో మాజీ సర్పంచ్ చుక్కా వర్గీయులను ఈ విషయమై వివరణ కోరగా మాజీ సర్పంచ్ చుక్కా యువకునిగా ఉన్న సమయంలో ఆయన పూనుకొని చెరువు గట్టు క్రింద ఉన్న అమ్మవారి ఆలయం స్థానంలో ప్రస్తుతమున్న పైడితల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని నిర్మించడం జరిగిందని అప్పటి నుండి ఆయనే ఆలయ ధర్మకర్తగా ఉంటూ అమ్మవారి ఆలన, పాలన చూస్తూ వస్తున్నారని, ఆయన పదవిలో లేనప్పటికీ చుక్కా పై ఉన్న గౌరవం మీద అప్పటి మాజీ ఎమ్మెల్యే పయిల అప్పలనాయుడు కాలంలో, చుక్కా పదవి కాలంలో గ్రామంలోని పెద్దలను కలుపుతూ బ్యాంకులో ఉమ్మడి అకౌంట్ ఓపెన్ చేసి జమ ఖర్చులను జమ చేసిన దాఖలాలు ఉన్నాయి. ప్రతి పండగ సమావేశంలో అమ్మవారికి వచ్చిన జమా, ఖర్చులను చదివేటప్పుడు విలువైన కానుకలు గురించి గ్రామస్తులకు వివరించడం జరిగేదని, దీనిలో ఎటువంటి దాపరికం లేదని, కావాలంటే ప్రతి సంవత్సరం అమ్మవారి జమా ఖర్చుల పుస్తకాలు ఉంటాయని అవి చూస్తే తెలుస్తాయని, సర్పంచ్ గారికి పదవి కొత్త, పాలన కొత్త కావున ఈ విషయమై సమావేశంలో గ్రామస్తులలో సందిగ్ధతను కలుగచెయ్యడానికి ప్రయత్నం తప్ప మరేమి లేదని, గ్రామస్తులకు ఎవరికాలంలో ఏది అభివృద్ధి చెందిందో పూర్తి అవగాహన ఉందని, ఈరోజు ఎవరో ఏదో చెప్తే, అది విని నమ్మే పరిస్థితి లేదని, గ్రామంలో ఎవరికాలంలో ఏవేవి అభివృద్ధి చెందియో గ్రామస్తులకు బాగా తెలుసనీ, గ్రామంలోని ప్రధాన దేవాలయాలైన పైడితల్లమ్మ అమ్మవారి ఆలయంతో పాటు, రామాలయం, శివాలయం, భూలోకమ్మ అమ్మవారి దేవాలయాలతో పాటు గ్రామంలోని చాలా అభివృద్ధి కార్యక్రమాలు చుక్కా పదవీకాలంలో మాత్రమే జరిగాయని, ఈ విషయమై చర్చకు వస్తే మేము సిద్ధం అని సవాలు విసురుతున్నారు.

ఇది ఇలాగా ఉండగా చుక్కాకు గతంలో శివాలయం, భూలోకమ్మా ఆలయ నిర్మాణం పనులకు గాను గ్రామం నుంచి రావలిసిన సుమారు 5 లక్షలు రూపాయలు ఇప్పటికి 4 సంవత్సరాలు గడుస్తున్నా గ్రామం నుంచి జమ కింద ఇవ్వడం చేతకాని వీరు ఊరి పండగ పేర్లు చెప్పి పంచాయతీలో తీర్మానాలు చేసి పంచాయతీ సిబ్బందితో చేయించవలిసిన పనులు కూడా ప్రైవేట్ వ్యక్తులతో చేయించి, పండగ ఖర్చులు క్రింద ఎలా చూపించాలో గ్రామ పెద్ద మనుషులకు బాగా తెలుసునని ఎద్దేవా చేస్తున్నారు. చుక్కా పాలన కాలంలో అలయాలకు సంబందించిన కొబ్బరి చిప్ప, జాకెట్ ముక్క, టికెట్ ముక్కలతో సహా లెక్కలు అడిగే గ్రామ విమర్శకులు ఇప్పుడు నోరుమూసుకుని ఎక్కడకి వెళ్లి పడుకున్నారో! అని చుక్కా వర్గీయులు ఒకింత ఆచ్చర్యానికి గురవుతున్నారు. ప్రస్తుత పాలకులు గ్రామ పరిపాలన మీద దృష్టి పెడితే బాగుంటుందని, వేరొకరి కాలంలో వచ్చిన, కట్టిన వాటిపై అధికారం కోరుకోవడం అత్యాశే కాని మరొకటి కాదు! చేతనైతే తన పదవీ కాలంలో ఏమైనా కట్టడాలు కట్టి వాటిపై అజమాయిషీ కోరుకోవడం తప్పు లేదు అని అంతే కాని వేరొకరి కాలంలో కట్టిన కట్టడాలపై సర్పంచ్ అనే పదవి పేరు చెప్పి అజమాయిషీ కోరుకుంటే మరి అది ఆయన వక్ర బుద్ధికి నిదర్శనం అని అంటున్నారు. గ్రామంలో మిగతా వారి అధీనంలో ఉన్న దేవాలయాలు పరిస్థితి ఏమిటి? వాటి తాలూకా జమ ఖర్చుల వివరాలు ఈ పెద్ద మనుషులకు అవసరం లేదా? అక్కడ వీళ్ళ పప్పులు ఉడకలేదా! అలాంటప్పుడు ఈ ఆలయాలు పైనే వీళ్ళ గంతులేమిటి? చుక్కా మంచితనాన్ని చేతకానితనంగా లెక్కలు వేసుకొంటే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదు అని ఈ విషయాన్ని గ్రామ పెత్తందారులు బుర్రలో పెట్టుకోవాలి అని చుక్కా వర్గీయులు హెచ్చరిస్తున్నారు.గతంలో పాలకులకు పోటీతత్వం ఉండేదని అంతేగాని వేరొకరి కాలంలో జరిగిన వాటిపై పదవులు పేరు చెప్పుకొని అజమాయిషీ కోరుకోలేదని, ఆలయాలపై ఇలాంటి విధానాలు, కోరికలు, కక్కుర్తిపడటాలు, ఈర్ష్యా భావం, అజమాయిషీలు ఏమి ఉండేవి కాదని, గ్రామంలో ఏది ఎలా జరగాలో అలాగే జరిగేవని గ్రామంలోని ప్రజలు సర్పంచ్ ఉద్దేశాన్ని, ఆయన ఆలోచనలను ఎద్దేవా చేస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను చితకబాదిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇద్దరు బి.ఆర్.ఎస్. పార్టీ కార్యకర్తలను కిడ్నాప్ చేసి దాడి చేసారు. బాధితులు జూబ్లీహిల్స్ పి.ఎస్. లో పిర్యాదు చేసారు. రాజకీయ కక్ష్య తోనే కాంగ్రెస్ కార్యకర్తలు బీ అర్ ఎస్ కార్యకర్తల పై దాడి చేశారని కార్పొరేటర్లు దేదీప్య, రాజ్ కుమార్ పటేల్ ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ ప్రోద్భలంతో దాడి చేశారు అని ఆరోపించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ అనుచరులు చోర్ అబ్బు తో పాటు తొమ్మిది మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీ అర్ ఎస్ కార్యకర్తలు అక్బర్, సాయి ని కిడ్నాప్ చేసి దాడి చేశారనీ, వాట్స్ అప్ కాల్ లో కాంగ్రెస్ కార్పొరేటర్ ఉండి దాడి చేయించాడు అని బాధితులు ఆరోపించారు. గతంలో తమ మీద డ్రగ్స్ కేసు పెట్టారని కక్షతో ఇద్దరు యువకులను కిడ్నాప్ చేసి చితక బాదారు.

# పశు సంవర్ధక శాఖలో మరో భారీ కుంభకోణం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పశుసంవర్ధక శాఖలో మరో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆవుల కొనుగోలు పేరుతో భారీగా అవకతవకలకు పాల్పడినట్టు అధికారులు గుర్తించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తునకు సిద్ధమయ్యారు. ఆవుల కొనుగోలు కోసం గత ప్రభుత్వం రూ. 8.5 కోట్లను విడుదల చేసింది. అయితే ఆ ఆవులను అమ్మిన వ్యక్తుల ఖాతాలకు మాత్రం రూ.4 కోట్లు మాత్రమే జమైనట్టు అధికారుల పరిశీలనలో వెల్లడయ్యింది. మిగిలిన 4.5 కోట్లు బినామీ ఖాతాల్లోకి మారా సత్యలు మళ్లించినట్టు తెలుస్తోంది కాగా, దీనిపై రైతులు నిలదీయడంతో రూ.కోటిన్నర తిరిగి ఇచ్చినట్టు తెలియవచ్చింది.తమకు ఇంకా మూడు కోట్ల రూపాయలు పశుసంవర్ధక శాఖ నుంచి రావాలంటూ ఏపీకి చెందిన పుంగనూరు ఆవుల రైతులు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో అక్రమాలకు పాల్పడిన పలువురు అధికారులను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఇటీవల అరెస్ట్ చేసింది. కామారెడ్డి, మేడ్చల్ జిల్లాల పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్లు రవి, ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జలాల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్‌పై కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ప్రయివేట్ వ్యక్తులతో చేతులు కలిపి రూ.2.10 కోట్ల ప్రజాధనాన్ని నకిలీ ఖాతాల్లోకి బదిలీ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఏకంగా 126 గొర్రెలను ద్విచక్ర వాహనంపై తరలించినట్టు కాగ్ నివేదిక బయటపెట్టింది. గొర్రెలను రవాణా చేసేందుకు బైక్‌లు, కార్లు/వ్యాన్లు, బస్సులు, అంబులెన్స్‌లు కూడా ఉపయోగించినట్టు గుర్తించింది. ప్యాసింజర్ వాహనాలే కాదు, అగ్నిమాపక వాహనాలు, వాటర్ ట్యాంకర్లు, మొబైల్ కంప్రెసర్ వాహనాలు కూడా గొర్రెల రవాణాకు ఉపయోగించినట్టు చూపించడంతో కాగ్ అధికారులు ఆశ్చర్యపోయారు. గొర్రెలను కొనకుండానే కొన్నట్టు, తరలించకుండానే ఏదో ఒక నెంబరు వేసి ఆ వాహనంలో తరలించినట్టు చూపించి రూ.కోట్లు స్వాహా చేసినట్టు కాగ్ నిగ్గు తేల్చింది.

# కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు

అసెంబ్లీలో నసీర్ హుస్సేన్ సన్నిహితులు, మద్దతుదారులు పాక్ అనుకూల నినాదాలు చేశారని బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య స్పందించారు. ఈ నినాదాలు నిజమని ప్రతిపక్ష బీజేపీ నిరూపిస్తే అలాంటి నినాదాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆరోపణలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వివరణకు సీఎం ఆదేశించారు. కర్ణాటక అసెంబ్లీలోని వాయిస్ నివేదికను ఎఫ్ఎస్ఎల్‌కి పంపామని దాని నివేదిక అందిన తర్వాత నిజానిజాలు తెలుస్తాయని సీఎం అన్నారు. ఈ వ్యవహారంలో ఎవరైనా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దరామయ్య స్పష్టం చేశారు. కేవలం బీజేపీ నేతలతోపాటు మీడియా కూడా అవే ఆరోపణలు చేసిందని నిందితులు ఎవరైనా అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని సిద్దరామయ్య పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై నాసిర్ హుస్సేన్ కూడా స్పందించారు. పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలియదని శత్రుదేశానికి అనుకూలంగా నినాదాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ నినాదాలను ఖండించిన నాసిర్ హుస్సేన్ అధికారులు దర్యాప్తు చేసి నిందితులను గుర్తించాలని కోరారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడారు. ఇది అంతా బీజేపీ కుట్ర అని కొట్టిపారేశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆరోపణలతో కర్ణాటక అసెంబ్లీలో బుధవారం గందరగోళం చెలరేగింది.

# ఆపరేషన్ ఓఆర్ఆర్ షురూ

క్రిమినల్ కేసులు పెట్టాలనే యోచనలో కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ ఓఆర్ఆర్ టెండర్ల విషయంలో పలువురు ప్రభుత్వ అధికారుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపించిన విషయం విధితమే.అయితే ఓఆర్ఆర్ టెండర్ల విషయంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు చేతులు మారాయని అప్పట్లో రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్ కుమార్, ఐఏఎస్ అరవింద్ కుమార్ కీలక పాత్రధారులని సంచలన ఆరోపణలు చేశారు. తాజాగా ఓఆర్ఆర్ టెండర్లపై రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో అప్పుడు హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అరవింద్ కుమార్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఐఏఎస్ అరవింద్ కుమార్ తలనొప్పులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మరోవైపు ఇటీవల ఏసీబీకి దొరికిపోయిన అవినీతి తిమింగలం హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కేసులోనూ అరవింద్ కుమార్ పేరు వినిపించింది. అధికారుల దాడుల్లో వందల కోట్ల అక్రమాస్తులు బయటపడిన కేసులో దర్యాప్తు చేయగా అరవింద్ కుమార్ ఆస్తుల జాబితా కూడా బయటపడిందని, అతని పాత్ర కూడా గట్టిగానే ఉందని తేలింది. కాగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న కొత్త నిర్ణయంతో అరవింద్ చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది.

# కవిత కేసు మార్చి 13కి వాయిదా

తెలిపింది. ఈ పిటిషన్ పై విచారణ ముగిసే వరకు కవితపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఈడీని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. పిటిషన్ పై విచారణ మరోసారి వాయిదా పడటంతో ఆదేశాలు అలాగే కొనసాగనున్నాయి. కాగా, ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గత ఏడాది కవిత సవాల్ చేశారు. గతంలో ఆమె పిటిషన్ ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్ పై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు గత విచారణలో జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. మూడు కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.

# వైసీపీ ఇంఛార్జ్‌ల 8వ జాబితా విడుదల

# కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

### నియోజకవర్గం - పార్టీ సమన్వయకర్త

1. గుంటూరు ఎంపీ – కిలారు రోశయ్య
2. పొన్నూరు – అంబటి మురళి
3. ఒంగోలు ఎంపీ – చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
4. కందుకూరు – బుర్రా మధుసూదన్ యాదవ్
5. జి.డి. నెల్లూరు – కల్లత్తూర్ కృపాలక్ష్మి

### జాబితాల వారీగా ఎంత మందికి ఛాన్స్ ఇచ్చారంటే

ఇంఛార్జ్‌ల తొలి జాబితాలో 11 అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇంఛార్జిలను జగన్ నిర్ణయించారు. రెండో జాబితాలో మరో 27 స్థానాలకు (మూడు ఎంపీ, 24 అసెంబ్లీ), మూడో జాబితాలో 21 స్థానాలకు (ఆరు ఎంపీ, 15 అసెంబ్లీ), నాలుగో లిస్టులో ఎనిమిది స్థానాలకు (ఒక ఎంపీ, ఎనిమిది అసెంబ్లీ) ఇంఛార్జీలను ప్రకటించారు. ఇటీవల విడుదల చేసిన ఐదో జాబితాలో ఏడు స్థానాలకు (3 అసెంబ్లీ, 4 ఎంపీ) కొత్త ఇంఛార్జిలను నియమించారు. 6వ జాబితాలో నాలుగు పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు ఇంఛార్జిలను ప్రకటిస్తూ వైసీపీ జాబితా విడుదల చేసింది. 7వ జాబితాలో 2 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించారు. 8వ జాబితాలో 2 పార్లమెంట్, 3 అసెంబ్లీ స్థానాలకు ఇంఛార్జ్‌లను వైఎస్ జగన్ నియమించారు.

# డైరీ మిల్క్ చాక్లెట్స్ తినడం సురక్షితం కాదు

కొన్న షాపుపై తనిఖీలు నిర్వహించారు. అతను కొన్న చాక్లెట్ల నమూనాలను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు విడుదల చేశారు. ఈ రిపోర్టుల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కంపెనీకి చెందిన చాక్లెట్లు తినటం ఆరోగ్యానికి అంత సురక్షితం కాదని అభిప్రాయపడుతూ తెలంగాణ స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ రిపోర్టు విడుదల చేశారు. ఈ చాక్లెట్లలో ఆరోగ్యానికి హాని చేసే కారణాలు ఉన్నట్టు అధికారులు గుర్తించినట్టు పేర్కొన్నారు. అయితే నగరానికి చెందిన రాబిన్ అనే వ్యక్తి ఫిబ్రవరి 9న మెట్రోలో ఇంటికి తిరిగివెళ్తూ అమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ఆ దుకాణంలో పిల్లల కోసమని క్యాడ్ బెరీ డైరీ మిల్క్ చాక్లెట్ కొన్నాడు. చాక్లెట్ చూసి ఆనందంతో చిందులువేసిన పిల్లలు తినేందుకు చాక్లెట్ కవర్ ఓపెన్ చేయగా చాక్లెట్‌పై ఓ పురుగు కదులుతూ కనిపించింది. ఇది చూసి వాళ్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే అందుకు సంబంధించిన దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ చాక్లెట్ ఎక్స్‌పైరీ డేట్ కూడా ముగిసిపోవటం గమనార్హం.

# తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఏపీలోని పలు జిల్లాల్లో గరిష్ఠంగా 33 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని తెలిపారు. రాత్రి పూట ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పగటి పూట వాతావరణం పొడిగా ఉంటుందని క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తెలంగాణలో ఎండలు రోజు రోజుకూ ముదురుతున్నాయి. మార్చి ప్రారంభం కాకుండానే ఉష్ణోగ్రతలు పెరిగాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగాయని పేర్కొంటున్నారు. పగటి పూట ఉష్ణోగ్రతలు 32 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే, రాత్రి పూట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలుగా నమోదవుతున్నాయని చెప్పారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో రాత్రిపూట చల్లగా ఉన్నా పగటి పూట మాత్రం ఉక్క పెడుతోంది. గతేడాది ఈ సమయానికి 15 – 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి ఏకంగా 32 డిగ్రీలు దాటిపోయాయి. దీంతో ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మండుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# అగ్నికి వాయువు తోడైంది.. ఏపీ అన్‌స్టాపబుల్

మహానటుడు చిరంజీవిని సైతం అవమానించారని అన్నారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారి పారిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. సొంత చెల్లెలు షర్మిలను సైతం తరిమేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచకాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందన్న చంద్రబాబు అట్టర్ ఫ్లాప్ సినిమాలకు సీక్వెల్ ఉండదనీ, అలాగే వైసీపీ మరోసారి అధికారంలోకి వచ్చేదీ ఉండదని అన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారన్న చంద్రబాబు ఒక్క రోజులోనే అంతా సర్దుకొని పోయారని సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తనకు లక్ష ఓట్ల మెజారిటీ ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన కూటమి విన్నింగ్ టీమ్ అని చెప్పిన చంద్రబాబు వైసీపీ చీటింగ్ టీమ్ అంటూ ఎద్దేవా చేశారు. అగ్నికి వాయువు తోడైనట్లు టీడీపీకి జనసేన, పవన్ కళ్యాణ్ తోడయ్యారన్న చంద్రబాబు ఇక ఏపీ అన్‌స్టాపబుల్ అంటూ వ్యాఖ్యానించారు. సభ చూశాక ఎన్నికల్లో విజయం ఖాయమని అర్థమైందన్న టీడీపీ అధినేత సీట్లు రాని వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఈ సభకు సుమారు 7 లక్షల మంది హాజరైనట్లు టీడీపీ, జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద జనసేనాని పవన్ కళ్యాణ్ తీవ్ర విమర్శలు చేశారు. తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ, జనసేన ఉమ్మడి సమావేశం తెలుగుజన విజయకేతనం సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ ఆవేశపూరితంగా ప్రసంగించారు. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్‌లో శాంతి, మంచితనం మాత్రేమ చూశారన్న జనసేనాని ఇకపై మరో పవన్ కళ్యాణ్‌ను చూస్తారంటూ హెచ్చరించారు. వైసీపీ గూండాయిజాన్ని సహించేది లేదని మక్కెలు విరగ్గొట్టి మడత మంచంలో పడేస్తామని వార్నింగ్ ఇచ్చారు. సీఎం జగన్‌ను పాతాళానికి తొక్కకపోతే తన పేరు పవన్ కళ్యాణే కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### పెళ్ళిళ్లలపై విమర్శలకు ఘాటు వ్యాఖ్యలు

మరోవైపు వైసీపీ నేతలు పదే పదే తన పెళ్లిళ్లపై మాట్లాడటం మీద పవన్ కళ్యాణ్ ఘాటుగా రియాక్టయ్యారు. సీఎం జగన్ తన పెళ్లిళ్లపై చేస్తున్న విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు. తనతో స్నేహం అంటే చనిపోయే వరకూ ఉంటుందన్న పవన్ కళ్యాణ్, శత్రుత్వం అవతలివాడు చనిపోయే వరకూ ఉంటుందని అన్నారు. మాట్లాడితే మూడు పెళ్లిళ్లు, రెండు విడాకులు అంటారంటూ మండిపడ్డారు. జగన్ పదేపదే తనకు నాలుగు పెళ్లిళ్లు అని విమర్శిస్తారన్న పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా సీఎం మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### పాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణే కాదు..

ఇక తానూ తెలుగు మీడియంలోనే చదువుకున్నానన్న పవన్ కళ్యాణ్ వైసీపీ నేతల్లా మాట్లాడేందుకు తనకు సంస్కారం అడ్డువస్తోందన్నారు. పవన్ కళ్యాణ్ అంటే ఈ రాష్ట్ర భవిష్యత్తు, జగన్‌ను అధఃపాతాళానికి తొక్కే వామనుడి పాదం అని అన్నారు. జగన్‌ను అధఃపాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణేకాదంటూ హెచ్చరించారు. పొత్తులో భాగంగానే 24 అసెంబ్లీ సీట్లు తీసుకున్నానన్న పవన్ కళ్యాణ్ 24 సీట్లేనా అని అవతలి పక్షం విమర్శించిందని అన్నారు. బలి చక్రవర్తి కూడా వామనుడిని చూసి ఇంతేనా అన్నారనీ నెత్తిన కాలుపెట్టి తొక్కితే ఎంతో తెలుస్తుందన్నారు. గాయత్రి మంత్రం కూడా 24 అక్షరాలేనన్న పవన్ కళ్యాణ్ అంకెలు లెక్కపట్టవద్దని విపక్షాలకు సలహా ఇచ్చారు. అలాగే తనకు సలహాలు ఇచ్చేవాళు అవసరం లేదని యుద్ధం చేసేవాళ్లు కావాలని వ్యాఖ్యానించారు.

### జగన్ నీకు యుద్ధాన్ని ఇస్తా..

ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల మంది ప్రజలు తిప్పలు పడుతున్నారన్న పవన్ కళ్యాణ్, జగన్ నీకు యుద్ధాన్ని ఇస్తా మరిచిపోకు అంటూ హెచ్చరించారు. తాను ఒక్కడినేనంటున్న జగన్ తనకు ఉన్న ఒక్క ఎమ్మెల్యేను కూడా లాక్కున్నారంటూ పవన్ కళ్యాణ్ ఆరోపించారు. జూబ్లిహిల్స్‌లో ఇల్లు కట్టుకున్న సమయం నుంచి జగన్ సంగతి తనకు తెలుసంటూ వ్యాఖ్యానించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును జైల్లో వేస్తే బాధవేసిందన్న పవన్ కళ్యాణ్ రాష్ట్ర బాగు కోసమే తాను కూటమిని ప్రతిపాదించినట్లు చెప్పుకొచ్చారు. జనసేన, టీడీపీ నేతలు సహకరించుకుంటే భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.

# తిరుపతిలో ప్రత్యేక హోదా డిక్లరేషన్

ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. "ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీట్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు" వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

# మేదరమెట్లలో మార్చి 3 న సిద్ధం సభ

**బాపట్ల** బాపట్ల జిల్లా మేధరమేట్ల జాతీయ రహదారి వద్ద మార్చి 3 న నిర్వహించ తలపెట్టిన సిద్ధం సభ మార్చ్ 10వ తేదీన జరిపాలని పార్టీ నిర్ణయించిందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సిద్ధం సభలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది. మేధరమేట్ల సిద్ధం సభకు వచ్చేందుకు ఇప్పటివరకు 7 లక్షల పైగా ఇప్పటి వరకు సంసిద్ధత తెలిపారు. మొత్తం 15 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. 98 ఎకరాలలో సభ ప్రాంగణంలో సభను ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ కోసం కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నాం. 6 జిల్లాల గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం,నెల్లూరు,తిరుపతి పార్లమెంటు జిల్లాల నుండి పెద్ద ఎత్తన ప్రజలు హాజరవుతారు. ప్రభుత్వ పథకాలు ,పాలన పై పార్టీ కేటర్,ప్రజలకు అధినేత జగన్మోహన్ రెడ్డి సభలో దిశా నిర్దేశం చేస్తారు. మార్చ్13,14 తేదీలలో ఎన్నికల ప్రకటన వచ్చే అవకాశం. ఏప్రిల్ రెండో వారం లో ఎన్నికలు ఉండవచ్చు. సిద్ధం సభలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చూస్తాం. పేద వర్గాల తో పాటు అగ్రకులాల లో కూడా వైస్సార్సీపీ పై అపూర్వ స్పందన ఉంది. ప్రభుత్వం పథకాలు గురించి సిద్ధం సభల్లో వివరిస్తున్నామని అన్నారు.గతంలో ఏ రాజకీయ పార్టీ కానీ, ప్రభుత్వం కానీ చేయని విధంగా జగన్ ప్రభుత్వం పాలన చేసింది. ప్రజల స్పందన చూస్తే 175 కి 175 సీట్లు వస్తాయనే నమ్మకం మాకు ఉంది. మేధరమేట్ల సిద్ధం సభలో 3 గంటలకు ముఖ్యమంత్రి ,పార్టీ అధినేత ప్రసంగిస్తారు, 5 గంటలకు సభ ముగుస్తుంది. మేనిఫెస్టో పై కసరత్తు జరుగుతోంది. మేనిఫెస్టో అతి త్వరలో విడుదల చేస్తాము. సిద్ధం సభలోపే అన్ని సీట్లు ప్రకటించడం జరుగుతుంది. పొత్తులు ఎవరు పెట్టుకున్నా ..ప్రజలు మా వైపే వున్నారని అయన అన్నారు.

# మేడిగడ్డను చర్చల్లోనే ఉంచుకుంటున్న బీఆర్ఎస్

కోట్లు పడుతోందని తెలిపింది. ఆర్థికంగా కూడా ఏ మాత్రం లాభదాయకం కాదని రాష్ట్రం మొత్తానికి అవసరమైన కరెంట్ వాడాలని కూడా స్పష్టం చేసింది. కరెంట్ బిల్లులకు అయ్యే ఖర్చు కూడా వెనక్కి రాదని తెలిపింది. ఇది బీఆర్ఎస్ నేతల వైఫల్యాన్ని బయటపెట్టేదిలానే ఉంది.

### అయినా కాళేశ్వరంనే ఎజెండాగా చేసుకుంటున్న బీఆర్ఎస్

కాళేశ్వరం అంశాన్ని ఎంత కాలం లైవ్‌లో ఉంచితే తమకు అంత మేలని తెలంగాణను ఎలా దోచుకున్నారని అందరికీ ఎప్పటికప్పుడు గుర్తు చేసినట్లు అవుతుందని కాంగ్రెస్ నేతలంటున్నారు. కాళేశ్వరం విషయంలో మేడిగడ్డ లాంటి వైఫల్యం కళ్ల ముందే ఉన్నప్పుడు బీఆర్ఎస్ మరింత భిన్నమైన వ్యూహాన్ని పాటించాల్సి ఉంది. ఆ అంశాన్ని మరుగున పడేలా చేయాల్సిల ఉంది. కేటీఆర్ వ్యూహం ఏమిటో కానీ బీఆర్ఎస్ నేతలకు కూడా మేడిగడ్డ అంశాన్ని లైవ్‌లో ఉంచి సాధించుకునేదేమిటన్న సందేహం వ్యక్తమవుతోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే మేడిగడ్డ ఒక్కటే కాదనేది కేటీఆర్ వాదన. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలనుకుంటున్నారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వాదన. అందుకే అన్నీ చూపిస్తామంటున్నారు. ఎన్ని చూపించినా వాటి వల్ల కలిగిన ప్రయోజనం పై చర్చను కాంగ్రెస్ పెడుతుంది. ప్రతీ సారి మేడిగడ్డ పగుళ్ల అంశాన్ని హైలెట్ చేస్తుంది.

### కాళేశ్వరంపై ఎంత చర్చ జరిగితే బీఆర్ఎస్‌కు అంత నష్టం.?

ఎలా చూసినా కళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజల్లో చర్చ పెట్టుకోవడం తెలివైన రాజకీయం ఉండదన్న వాదన సహజంగానే రాజకీయవర్గాల్లో ఉంది. అయితే కేటీఆర్ అదే కాళేశ్వరం తమకు ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు. కానీ మేడిగడ్డ కుంగుబాటు జరగకపోతే ఆయన ప్రయత్నాల్లో కాస్త ఫలితం కనిపించేదమో కానీ ఇప్పుడు అలాంటి అవకాశం లేదన్న వాదన వినిపిస్తోంది. మార్చి ఒకటో తేదీన మరోసారి కాళేశ్వరం వ్యవహారంలో అవకతవకలు మేడిగడ్డ కుంగుబాటు అవినీతి అన్నీ మరోసారి చర్చకు రానున్నాయి. దీని వల్ల తమకే మేలు జరుగుతుందని కేటీఆర్ అనుకున్నట్లుగా జరిగితే బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో మేలు జరుగుతుంది. రివర్స్ అయితే మరింత మైనస్ అయ్యే అవకాశం ఉంది.

# మహమ్మద్ కాలనీలో రౌడీ రాజ్యం

- కాలనీలో చెలరేగుతున్న రౌడీలు
- ఇప్పటికే పలు ఇంటి స్థలాల కబ్జాలు
- తాజాగా మరొకరి ఇంటి స్థలాలు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు



బద్వేలు ఉదయం ప్రతినిధిబద్వేల్ పట్టణంలో అత్యంత కీలకమైన మహమ్మద్ కాలనీలో రౌడీలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. కాలనీలో రౌడీలు జగదేకపోతున్నారు ఇప్పటికే పలు ఇంటి స్థలాలు కబ్జా చేసి ఆక్రమించి ఇతరులకు అమ్ముకున్నారు. అసలు బాధితులు ఇప్పుడు లబోదిబో మంటున్నారు. అసలు బాధితులు రెవెన్యూ కార్యాలయాలు పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతూ తమకు న్యాయం చేయమని కోరుతున్నారు. పట్టణంలో సిద్ధవటం రోడ్డులో ఉన్న మహమ్మద్ కాలనీ అత్యంత కీలకం. ఒకప్పుడు ఎందుకు పనికిరాని ఈ ఈ కాలనీలో భారీ భవంతులు వెలిశాయి. ఇక్కడ ఒక సెంటు స్థలం దాదాపు 30 లక్షల రూపాయలకు పైగా పలుకుతుంది.దీంతో బద్వేల్ చుట్టుపక్కల గ్రామాల చెందిన కొందరు వ్యక్తులు రౌడీలా అవతారం ఎత్తి ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జాలకు పాల్పడుతున్నారు. తాజాగా మహ్మద్ కాలనీలోని 970 సర్వే నెంబర్లో 312 313 314 ఇంటి స్థలాలకు సంబంధించి కొందరు వ్యక్తులు రౌడీలా అవతారం ఎత్తి దౌర్జన్యంగా మంది మర్బలాన్ని తీసుకువచ్చి స్థలాలు ఆక్రమించే ప్రయత్నాలు చేశారు. బుధవారం ఈ విషయం హక్కుదారులకు విషయం తెలియడంతో పోలీసులను ఆశ్రయించి వారిపై ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. కేవలం మంది మార్బలంతో వారు ప్రభుత్వ ఇంటి స్థలాలు ఆక్రమిస్తున్నారు. 970 సర్వే నెంబర్ లో 312 313 314 ఇంటి స్థలాలకు సంబంధించి గోపవరం రెవెన్యూ అధికారులు2023 డిసెంబర్ ఆరో తేదీ ఇచ్చిన లిఖితపూర్వక వాస్తవ ( జి నైన్ ) సర్టిఫికెట్లు ఉన్నాయి. అయినప్పటికీ రౌడీలు ఇంటి స్థలాలపై తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. పోలీసులు వచ్చి స్టేషన్కు పిలిపిస్తే గాని వారు తమ పనులు ఆపలేదు. మహమ్మద్ కాలనీ ఇప్పుడు చిన్న పట్టణంగా తయారైంది భారీ భవంతులు నిర్మించా. ఒకప్పుడు మూడు సెంట్లు ఇంటి స్థలం పదివేల రూపాయలకు మించి ఉండేది కాదు. ఇప్పుడు అదే స్థలం లక్షల రూపాయలు పలుకుతుంది. దీంతో భూముల కబ్జాదారులు చేస్తున్న వ్యాపారాలు కూడా మూసివేసి నకిలీ ఇంటి పట్టాలు తయారు చేస్తున్నారు. మహమ్మద్ కాలనీ బద్వేలు గోపవరం మండలాల రెవెన్యూ పరిధిలో ఉంది. మరో విశేషమేమంటే బద్వేలు రెవెన్యూ అధికారులు నకిలీ ఇంటి పట్టాను అడ్డుపెట్టుకొని కరెంటు మీటర్ కు ఎన్ఓసి ఇచ్చారు. ఎన్ఓసి ఇచ్చినందుకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఇంటి పట్టా పొందిన హక్కుదారులు ఇప్పటికే బద్వేలు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. విషయంలో ఆర్డిఓ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టనున్నా.రు మమ్మద్ కాలనీలో చాలాకాలంగా నకిలీ ఇంటి పట్టాల రాజ్యం ఉంది దారి కూడా ఆక్రమించి నిర్మాణాలు చేశారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

# హైస్కూల్ పిల్లల్ని కిడ్నాప్‌కు యత్నించిన దుండగులు

**ఒంగోలు** కురిచేడు మండలం బోధనంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలు స్కూల్ నుంచి సాయంత్రం ఇంటికి వెలుతున్న తరుణం లో స్కూల్ పిల్లలు దగ్గర గుర్తు తెలియని కారు ఆపి పిల్లల్ని పట్టుకోవడానికి ప్రయత్నించిన దుండగులు నుంచి తప్పించుకొని స్కూల్ హెడ్ మాస్టర్ కు విషయం తెలియజేయడం తో కురిచేడు యస్సైకు సమాచారం తెలియజేసారు. నిన్న సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వెలుతుంటే చింత చెట్టు దగ్గర గుర్తు తెలియని మొబైల్ కనిపించిందని ఆ మొబైల్ రింగ్ అవుతుంటే మొబైల్ లిఫ్ట్ చేశామని మాట్లాడితే మాది కురిచేడు వెంకట కోటిరెడ్డిని నా మొబైల్ నేను వచ్చి తీసుకెళతాను అని మాట్లాడుతుండటంతో మొబైల్ మరో పాపకు ఇవ్వడం తో మాది తెలంగాణ అని ఆ పాపతో మహిళ మాట్లాడటంతో ఆ మొబైల్ ను ఆ చెట్టు దగ్గర వదిలి నిన్న ఇంటికి వెళ్లి ఈరోజు అదే చెట్టు దగ్గర మొబైల్ చూడటం తో ఆ మొబైల్ లేదని స్కూల్ పిల్లలు తెలిపారు.సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి పోతుంటే అదే చెట్టు దగ్గర కారు ఆపి గుర్తు తెలియని వ్యక్తి దిగి పట్టుకో బోతే ఆ కారు లో ఒక మహిళ కాపాడండి కాపాడండి అని కేకలు వేసినట్లు విద్యార్థినులు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### – సుల్తానాబాద్ మున్సిపల్ హస్తగతం

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. జిల్లాలోని సుల్తానాబాద్ మున్సిపల్ హస్తగతం అయింది. సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన గాజుల లక్ష్మి గంటలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల చైర్ పర్సన్ ముత్యం సునీతపై అవిశ్వాసం నెగ్గిన విషయం తెలిసిందే. తరువాత రెండో వార్డ్ కౌన్సిలర్ గాజుల లక్ష్మిని ఏకగ్రీవంగా చైర్పర్సన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ గా ఎన్నికైన గంటలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం గాజుల లక్ష్మి పుచ్చుకున్నారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆహ్వానించారు.



# ఖడ్గమృగం తెచ్చి...
# నన్ను సొంతం చేసుకోండి

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.

# మార్చి 1న వస్తోన్న
# చారి 111




'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు. మళ్ళీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తికుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.

# గేమ్‌ఛేంజర్ విడుదలలో
# మరింత ఆలస్యం

ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్ట్రీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.




# హీరో శ్రీవిష్ణు, దర్శకుడు
# హసిత్ గోలి కాంబినేషన్

## నేడు టైటిల్ ప్రకటించనున్న
## మూవీ టీమ్

హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి కాంబినేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించి.. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం వీరు మళ్లీ కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రాన్ని ప్రొడక్షన్ నెం 32గా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అఫీషియల్‌గా అనౌన్స్ చేస్తూ.. తాజాగా ఓ పోస్టర్ వదిలారు. ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఫన్ జనరేట్ చేస్తోంది. ఈ సినిమా టైటిల్‌ని గురువారం శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా ప్రకటించనున్నారు. దానికి నామకరణం ఈవెంట్ అని పేరు పెట్టారు. ఇది అచ్చుతెలుగు సినిమా అని చెప్పడమే దీని ఉద్దేశం. పోస్టర్ సూచించినట్లుగా ఈ కొత్త చిత్రం బిగ్గర్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. సూపర్ హిట్ 'రాజ రాజ చోర'తో ఆకట్టుకున్న హసిత్ గోలి.. శ్రీవిష్ణును హిలేరియస్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మరొక వినోదాత్మక, విన్నింగ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. మరోవైపు, శ్రీవిష్ణు తన గత చిత్రం 'సామజవరగమన' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌తో టాప్ ఫామ్‌లో వున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం.. మరోసారి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుందని నిర్మాణ సంస్థ భావిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను గురువారం వెల్లడించనున్నారు.




# పోచర్ వెబ్‌సీరిస్ చూసి మహేశ్ బాబు ఎమోషనల్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్'. ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మలయాళ నటులు నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహించాడు. అమెజాన్ ప్రైమ్ లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ వచ్చింది. ఇక వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, ఔఉక్ష కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ.

# డ్రగ్ డాన్‌లు ఎక్కడ.?

- 'మత్తు' దందాలో మూలాలకు వెళ్తున్న ఖాకీలు
- గత పదేళ్ల నుంచి పెడ్లర్లు ఎవరు..వ్యాపారులు ఎవరు..స్వీకర్తలు ఎవరు అని ఆరా
- ఈ కోవలో డ్రగ్ డీలర్లుగా పేరొందిన కేపీ చౌదరి, రఘుతేజల వ్యవహారాలపై పరిశీలన
- రాడిసన్ డ్రగ్ పార్టీ అరెస్టులతో వేగవంతమైన చర్యలు



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** నగరంలోని రాడిసన్ హోటల్ డ్రగ్ పార్టీతో ఒక్కసారిగా మాదక ద్రవ్యాల దందా మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో ప్రముఖులు పట్టుబడడంతో పోలీసులు సీరియస్‌గా తీసుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరాన్ని డ్రగ్ ఫ్రీ సిటీగా మార్చేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈమేరకు ఇప్పుడు పట్టుబడిన వారితోపాటు అసలు డ్రగ్స్‌కు మూలకర్తలు ఎవరని ఆరాతీస్తున్నారు. నగరానికి మత్తు పదార్థాలను ఎవరు..ఎలా..ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు..వాటిని ఎలా విక్రయిస్తున్నారనే దానిపై దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో గతేడాది పట్టుబడిన ప్రముఖ సినీ నిర్మాత కృష్ణప్రసాద్ అలియాస్ కేపీ చౌదరి, హోటల్ బిజినెస్‌లో ఉన్న వెలగపూడి రఘుతేజల వ్యవహారాలపై ఆరాతీస్తున్నారని తెలిసింది.

## సెలబ్రిటీలకు సరఫరాదారు...కేపీ చౌదరి

కేపీ చౌదరి గతంలో పోలీసులకు పట్టుబడగా..ఆయన కొకైన్ దందా మొత్తం వెలుగు చూసింది. వీకెండ్‌లో బెంగళూరులో డ్రగ్స్ పార్టీలకు అటెండైన కేపీ చౌదరి ఏకంగా డ్రగ్ సప్లయర్‌గా మారాడని, గోవాలో ఓ రెస్టారెంట్ ముసుగులో దందా నడిపాడని పోలీసులు గుర్తించారు. ఇతను సినీ, వ్యాపార, టీవీ రంగాలకు చెందిన కస్టమర్లకు కొకైన్ సరఫరా చేశాడని కనిపెట్టారు. ప్రస్తుతం కేపీ చౌదరి నెట్‌వర్క్ పనిచేస్తుందా..అనే అనుమానంతో పోలీసులు ఆ దిశగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

## డ్రగ్స్ దందా వయా హోటల్ బిజినెస్

ఇక నగరానికి చెందిన మరో ప్రముఖ డ్రగ్ వ్యాపారి వెలగపూడి రఘుతేజ వ్యవహారాల గురించి కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. హోటల్ బిజినెస్‌లో ఉన్న రఘుతేజ గోవా నుంచి డ్రగ్స్ తెప్పించి నగరంలో అధిక ధరలకు విక్రయించి కోట్లు గడించాడని ఆరోపణలున్నాయి. ఇతను ప్రస్తుతం బెంగళూరులో ఉన్నప్పటికీ..సిటీలో ప్రత్యేక నెట్‌వర్క్ కలిగి ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. తన నెట్‌వర్?క ద్వారా మాదక ద్రవ్యాలు ఏమైనా విక్రయిస్తున్నాడా అనే కోణంలోనూ ఆరా తీస్తున్నారని తెలిసింది. గతంలో రఘు తన చైన్‌సిస్టంలోని ఖుషీ చందర్, చెన్నుపాటి సాయిల ద్వారా వీఐపీలకు మత్తు పదార్థాలు సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. మామూలు కుటుంబం నుంచి వచ్చిన రఘుతేజ డ్రగ్స్ దందా కారణంగానే అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తాడని తెలిసింది. ఏకంగా మూడు బెంజ్‌కార్లు, ఖరీదైన గృహాలు కొనుగోలు చేశాడని అప్పట్లో పోలీసులు గుర్తించారు. బెంగళూరు నుంచి నగరంతో సంబంధాలు కొనసాగిస్తూ డ్రగ్స్ ఏమైనా విక్రయిస్తున్నాడా అనే కోణంలో పోలీసులు ఇప్పటికే ఆరా తీసినట్లు తెలిసింది.



## హైదరాబాద్‌లో ఎక్కడ కొన్నారు.?

తాజాగా రాడిసన్ హోటల్‌లో డ్రగ్ పార్టీపై పోలీసులు దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో పట్టుబడిన వారిచ్చిన సమాచారం మేరకు డ్రగ్ పెడ్లర్ సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతను గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో 10 సార్లు కస్టమర్లకు డ్రగ్ సప్లయ్ చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. సయ్యద్ అబ్బాస్ హైదరాబాద్‌లోనే డ్రగ్ కొనుగోలు చేసినట్లు పోలీసులకు చెప్పాడు. దీంతో సిటీలో ఎవరి వద్ద నుంచి సప్లయ్ జరిగిందోనని పోలీసులు విచారణ జరుపుతున్నారు. రాడిసన్‌లో తరచుగా జరిగే డ్రగ్ పార్టీకి రెగ్యులర్‌గా ఎవరు వస్తున్నారు, డ్రగ్ సప్లయ్ చైన్ తదితర అంశాలపై విచారణ చేపడుతున?్నట్లు స్థానిక పోలీసు ఉన్నతాధికారి ప్రకటించడం ఇక్కడ గమనార్హం. బెంగళూరు-హైదరాబాద్‌ల కేంద్రంగానే డ్రగ్స్ జరుగుతున్న నేపథ్యంలో పాత..కొత్త మత్తు వ్యాపారుల గుట్టురట్టయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# హరితహారంలో విషపు మొక్క

- పిట్ట వాలని మొక్కపై మక్కువ ఎందుకో
- వీటితో పర్యావరణానికి హాని
- క్యాన్సర్, శ్వాసకోశ, గుండె వ్యాధులకు మూలం
- కరోనా లేక కార్పస్
- తులసి వనంలో గంజాయి మొక్కలా
- రావణ కాష్టంలా కోనో కార్పస్ మొక్క
- నాటింది లెక్కల కోసమేనా.. ప్రజా ఆరోగ్య అవసరం లేదా
- కోనో పేరు చెబితే అనేక దేశాలు బెంబేలు
- ఈ మొక్కలతో భవిష్యత్ తరాలకు ముప్పే
- వీటిని వెంటనే తొలగిస్తే ప్రజలకు ఎంతో మేలు



(పూనెం ప్రదీప్ కుమార్- ప్రశ్న న్యూస్ బ్యూరో)

ఆ మొక్క చూసేందుకు ఎంతో అందంగా ఉంటుంది. నాటితే ఏపుగా పెరుగుతుంటాయి. కొద్ది రోజుల్లోనే గుబురు మండలతో మొత్తం కమ్మేస్తాయి. చల్లని గాలినిస్తాయి. సేద తీరేందుకు మంచి నీడను కూడా ఇస్తాయి. కానీ ప్రజల ఆరోగ్యానికి నష్టం చేస్తుందని ప్రపంచంలో అనేక దేశాలు నిషేధించిన మొక్క. అయిన మన తెలంగాణ రాష్ట్రం లో విచ్చలవిడిగా నాటేస్తున్నారు. ఆ చెట్టు గాలి పీల్చితే అనారోగ్యం పాలు కావాల్సిందే. ముట్టుకుంటే అంతే సంగతులు. ఆ మనిషి ఒళ్లంతా ఎలర్జీ లక్షణాలు ఏర్పడతాయి. నీడన ఉంటే శ్వాస కోసం ఇబ్బందులు కలుగుతాయి. ఒక రకంగా చెప్పాలంటే భూమి మీద పెరిగే విషపు మొక్క అది.

దాని పేరు కోనో కార్పస్. ప్రజా శ్రేయస్సు పై కనీస ఆలోచన లేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ హరితహారం పేరుతో విస్తృతంగా కోనో కార్పస్ మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటింది. అది నిషేధిత మొక్క అని తెలిసినప్పటికీ కూడా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ రాష్ట్రం మొత్తం గత ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నాటారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైంది ఇప్పుడు పరిస్థితి. వాతావరణ సమస్యలు, ప్రజలకు అనేక రకాల వ్యాధులకు కారణం కలిగి, జీవరాశులకు ఇబ్బందికరంగా మారుతుంటే, నిద్ర నుండి లేచిన పిచ్చోడిలా లబోదిబో అని మొత్తుకుంటే ప్రయోజనం ఏముంటుంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి మారుమూల పల్లెల దాకా ఇప్పుడు ఆ మొక్కలు విస్తృతంగా పెరిగిపోయాయి. ఆ మొక్కలు నాటేందుకు ఎంత ప్రయాసపడ్డారో, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారో, తొలగించేందుకు కూడా అంతటి ప్రయాస పడాల్సిన పరిస్థితి ఏర్పడింది అవగాహన లేని అధికారులు పాలకులతో..



ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు

# రేడియల్ రోడ్లు

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం హెచ్ఎండీఏ, పురపాలక శాఖ అధికారులతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ పై సమీక్ష జరిపారు. మాస్టర్ ప్లాన్ - 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ - వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ - 2050 దిశగా తాము ముందుకు వెళ్తున్నామని.. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహా నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. అందుకు అనుగుణంగానే తాజాగా అధికారుల సమీక్షలో ఆదేశాలిచ్చారు.

# ఏపీలో పింఛన్ డబుల్

- పింఛన్ రూ.5,000లకు పెంపు
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన, భూమిలేని నిరుపేదలకు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో రెండున్నర వేల చొప్పున పింఛన్ అందిస్తుండగా ఆ మొత్తాన్ని ఐదువేలకు పెంచుతూ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు జీవో విడుదల చేశారు. అయితే ఇటీవల గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పింఛన్ మొత్తాన్ని పెంచుతామని, వచ్చే నెల నుంచి ఇది అమలు చేస్తామంటూ సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జగన్ ఇచ్చిన మాట మేరకు ఏపీ ప్రభుత్వం వారికి పింఛన్ల మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పింఛన్ల పెంపు విషయాన్ని మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత సీఎం జగన్ దృష్టికి తీసుకువచ్చారు. తాడికొండ, మంగళగిరి ప్రాంతాల్లో ఉపాధి కోల్పోయి, భూములు లేక 17 వేల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని సీఎం జగన్‌కు వివరించారు. వీరికి అందించే పింఛన్ మొత్తాన్ని 2,500 నుంచి ఐదు వేలకు పెంచాలంటూ సీఎం జగన్‌ను అభ్యర్థించారు. మేకతోటి సుచరిత అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన జగన్.. వచ్చే నెల నుంచి పింఛన్ మొత్తాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో సాధారణ పింఛన్లు వేయి రూపాయలుగా ఉన్న సమయంలో అమరావతి ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన వారికి రూ.2.500 పింఛనుగా ఇచ్చేవారని జగన్ గుర్తు చేశారు. వైసీపీ హయాంలో వృద్ధాప్య, వితంతు పింఛన్లను మూడువేలకు పెంచామన్న వైఎస్ జగన్ రాజధాని ప్రాంతంలో ఉపాధికోల్పోయిన వారికి కూడా పింఛన్ మొత్తాన్ని పెంచుతామని సభావేదికగా ప్రకటించారు. హామీ ఇచ్చినట్లుగానే పింఛన్ మొత్తాన్ని రెండున్నర వేల నుంచి ఐదువేలకు పెంచుతూ ఏపీ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

# రేషన్ కార్డు ఈకేవైసీకి నేడే ఆఖరు తేదీ

- ఇప్పటికే రెండు సార్లు పొడిగించిన ప్రభుత్వం







**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెల్ల రేషన్ కార్డు దారులు వెంటనే ఈ కేవైసి చేయించుకోవాలి అని అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రెండు సార్లు పొడిగింపు అవకాశం ఇచ్చిందనీ చెప్పారు. మరోసారి గడువు పొడిగింపు ఉండకపోవచ్చు అని అంటున్నారు.

అందువల్ల తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ప్రతి ఒక్కరూ , కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది వేలి ముద్రలు నమోదు చేయాలని కోరారు. అయితే రాష్ట్రంలోని ఏ రేషన్ షాప్ లోనైనా తమ వేలి ముద్రలు నమోదు చేసే వీలు ఉందని , రేషన్ కార్డులో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకానికి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం అని , అందుకే ప్రతి ఒక్కరూ తమ కార్డులను జాగ్రత్తగా కాపాడుకోవాలని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588